నవతెలంగాణ

మహబూబ్‌నగర్

గురువారం | నవంబర్ 07, 2024 | www.navatelangana.com

ప్రతి ఒక్కరికి సైబర్ క్రైమ్ పై అవగాహన

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరికి సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. బుధవారం సీనియర్ సిటిజన్స్ కు జిల్లా పోలీస్ కవాతు మైదానంలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ మోసాల విస్తరణ,వాటి ప్రభావాలు, ఈ మోసాల నుండి రక్షించుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవాలనే అంశం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ సైబర్ మోసాల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలో, ప్రధానంగా ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఇమెయిల్స్ ద్వారా జరిగే మోసాలు, వ్యక్తిగత వివరాలు పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలు గురించి వివరించారు. అలాగే, బ్యాంక్ అకౌంట్ మోసాలు, పిన్స్ మరియు పాస్వర్డ్‌లు ఇతరులతో పంచుకోవడం వల్ల వచ్చే హానికారక పరిణామాలను తెలియజేశారు., సీనియర్ సిటిజన్స్ కోసం రూపొందించిన ప్రత్యేక చిట్కాలు ,జాగ్రత్తలు ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంస్థల నుండి సమాచారాన్ని ఇవ్వాలనుకుంటే, ముందుగా పోలీస్ అధికారులను సంప్రదించి నిజస్వరూపాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, సైబర్ క్రైమ్ , సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసులు, రమణా రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏజాజ్ ,ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బహుజన జాతర కురుమూర్తి

- కుండలను కుమ్మరులతో తయారు
- ఉద్దాల ఉత్సవంలో పేదలే అధికం
- లడ్డుల నాణ్యతపై విమర్శలు

మహబూబ్‌నగర్ జిల్లా సీసీకుంట మండలం అమ్మపల్లి సమీపంలో జరిగే కురుమూర్తి ఉత్సవాలు అనగానే బహుజనుల జాతరగా మనకు గుర్తుకొస్తోంది.కురుమూర్తి ఉత్సవాలకు దళితులు, వెనబడిన వారు పేదల చేత చేయబడిన పరికరాలనే వాడుతారు. మాదిగలు, చాటను మేదరులు, కుండను కుమ్మర్లతో తయారు చేయించి ఉద్దాల ఉత్సవాలను నిర్వహిస్తారు. లక్షలాది మంది వచ్చే ఈ జాతరలో మౌళిక వసతులను ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా లడ్డు పులిహోర తయారీలో నాణ్యతా ప్రామాణాలు పాటించడం లేదు.ఇప్పటికైనా ప్రభుత్వం ఉత్సవాలకు వచ్చేవారికి బస్సు సౌకర్యం, టాయిలెట్లు,అధిక ధరల నివారణ చర్యలు తీసుకోవాలని పలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

దీపావళి అమవాస్య నుంచి 30 రోజుల పాటు సాగే కురుమూర్తి జాతరకు ఉమ్మడి జిల్లాతో పాటు హైదరాబాద్, నల్లగొండ,వికారాబాద్, కర్నాటక, మహారాష్ట్ర వంటి ప్రాంతాల నుండి లక్షలాదిగా తరలివస్తారు.తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి జాతర శేషాద్రి, ఏకాద్రి, కోటాద్రి, ఘనాద్రి, బల్లుకాద్రి, ఏతగాద్రి, దేవతాద్రి కొండల మధ్య సాగే ఉత్సవాలకు చీమల్లా ప్రజలు అక్కడికి చేరుకుంటారు. ఎతైన కొండపై దీపం వెలిగించడం ఉత్సవాలలో ప్రధాన ఘట్టం. ప్రధానంగా ఈ ఉత్సవాలలో ఉద్దాల నిర్వహణ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఉద్దాల ఉత్సవాలకు అవసరమైనయ కొత్త చేటను పల్లమర్రి గ్రామానికి చెందిన మేధరులు తయారు చేస్తారు. తయారు చేసిన చాటను దళితులు తయారు చేసిన పాదుకల దగ్గరకు చేరుస్తారు. పాదుకలను వడ్డెమాన్ గ్రామ దళితులు ఈ పాదుకలను కర్నూల్ నుండి తెచ్చిన ఆవు చర్మంతో తయారు చేస్తారు. తయారు చేసిన పాదుకలను కొత్తచాటలో ఉంచి ఊరేగింపుగా కురుమూర్తి ఉన్న సప్త సముద్రాల దగ్గరకు చేరుస్తారు. ప్రధానంగా ఇక్కడ అర్చకులు దళిత సామాజిక వర్గానికి చెందిన వారే ఉంటారు. అందుకే దళితులు, బీసీల నిర్వహణ ఉండటంతో బహుజన జాతర అని పిలుస్తారు. ఇక అప్పంపల్లి గ్రామ కుమ్మరులు తయారు చేసిన కుండలను ఉద్దాల సమయానికి అక్కడికి చేరుస్తారు. 9 వందల ఏళ్ల చరిత్ర కల్గిన ఈ జాతర క్రమక్రమంగా అభివృద్ధి జరుగుతూ వస్తోంది.

సౌకర్యాలు కరువు : లక్షలాది మంది వచ్చే కురుమూర్తి జాతరకు సౌకర్యాలు కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమౌవుతున్నారు. అక్కడ ఉన్న కోనేరులో కాలుష్యం అయిన నీరు ఉంటుంది. కోనేరు చుట్టూ చెత్త పడకుండా చుట్టూ కంచ ఏర్పాటు చేయాలని యాత్రికులు కోరుతున్నారు. ముఖ్యంగా లడ్డూ తయారి పై అనేక రకాల అనుమానాలున్నాయి. శుద్ధమైన నెయ్యి, నూనే వాడటం లేదంటున్నారు. 100 గ్రాముల లడ్డూకు కేవలం 75 గ్రాముల లడ్డూనే అమ్ముతున్నారు. అధిక ధర పెట్టి నాణ్యమైన లడ్డు ఇవ్వకపోవడం వల్ల విమర్శలున్నాయి. ముఖ్యంగా జాతరలో దొంగతనాలు, లూటీలు జరుగుతున్నాయి. అసాంఘీక కర్యాక్రమాలు జరకుండా చూడాలని యాత్రికులు కోరుతున్నారు.

సరైన వసతులు ఏర్పాటు చేయాలి

నేను 15 ఏళ్లుగా కురుమూర్తి జాతర పోతున్నాను. అక్కడ జాతరకు వచ్చే వారి సంఖ్య పెరిగినా కొద్ది ధరలు పెంచుతున్నారు తప్ప వసతులు ఉండటం లేదు. ముఖ్యంగా టెంకాయ, పూలు, పండ్లు ఇలా అనేక రకాల వస్తువుల దరలు పెరిగిపోతున్నాయి.మూత్ర శాలలు లేవు. స్నాన ఘట్టాలు లేవు. తెలంగాణలోనే అతి పెద్ద జాతరగా పేరు పెట్టి వసతులు లేకపోవడం సరికాదు.

శేషయ్య, పాలమూరు వాసి

పెన్షనర్ల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



నవతెలంగాణ మహబూబ్‌నగర్

కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షన్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే రామదాసు డిమాండ్ చేశారు. బుధవారం పెన్షనర్ల సమస్యల సాధన కోసం ప్రభుత్వ వైఖరికి నిరసనగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు 11 నెలలు గడుస్తున్నా మొదటి తేదీన జీతాలు తప్ప మిగతావి పట్టించుకోవడం లేదన్నారు. దీపావళి పడుగల సందర్భంగా 3 డీఏ లు వస్తాయని ఆశపడ్డ ఒక డిఎతోని సరి చేశారని తెలిపారు.అది కూడా 17 వాయిదాల చెల్లిస్తామని పేర్కొనడంతో తీవ్ర వేదనకు గురయ్యారు.డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పెన్షనర్లకు హెల్త్ కార్డ్ అన్నికార్పోరేట్ ఆస్పత్రులలో బిల్లు అమలు చేయాలన్నారు.అనంతరం ఎన్.కిష్టయ్య మాట్లాడుతూ రిపోర్ట్ తెప్పించుకొని 1-7-2023 నుండి చెల్లించినట్లు అమలు చేయాలని, ఈ కుబర్‌లో పేరుకపోయిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను చెల్లించాలన్నారు. కామ్యూటేషన్ వాల్యూ నీ 15సం,,లకు కాకుండా 12 సం,లకే కుదించాలన్నారు.కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కె. అంజనేయులు ,ప్ర,కార్యదర్శి బి.నరసింహ,ఉపాధ్యక్షులుజి.రాములు, యం .ప్రకాశరావు, సత్యనారాయణ,అనంతరాములు,ప్రసంగించారు.

సర్వేల పేరుతో విద్యాసంస్థలను నాశనం చేయొద్దు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కుల గణన సర్వే పేరుమీద విద్యాసంస్థల నాశనం చేయొద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఒక ప్రకటనలో అన్నారు. కుల గణన కు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం వ్యతిరేకం కాదని అన్నారు కరోనా కాలం నుండి విద్యాసంస్థ పూర్తిగా నాశనం అయిందని తెలిపారు. ఈ మధ్య కాలంలోనే విద్యాసంస్థలు కోలుకుంటుందన్నారు. ప్రత్యామ్నాయం ఆలోచించి కొంతమంది టీచర్లను పెట్టి విద్యా సంస్థ రెండు పూటలు (ఫుల్ డే) నిర్వహించాలని తెలిపారు. ఈ మధ్యకాలంలోనే ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకోవడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం ఆలోచించి ఫుల్ టైం బడులను ప్రారంభించాలని వారు తెలిపారు.

కులగణన నిర్ణయం దేశంలోనే చారిత్రాత్మకం

- కాంగ్రెస్ ఓబీసీసెల్ జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య
- ఓబీసీసెల్ జిల్లా కేంద్రంలో అధ్వర్యంలో సంబరాలు



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ కులగణన సర్వే చేపట్టడం దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య అన్నారు. కులగణన సర్వే చేపట్టినందుకు ఓబీసీసెల్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ , సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం తిరుపతయ్య మీడియాతో మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకొని బలహీనవర్గాలకు విద్యా, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అవ కాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కులగణన చేపడుతామని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం కులగణన చేపట్టకుండా బలహీన వర్గాలను అన్ని విధాల మోసం చేసిందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ సమగ్ర సర్వే చేపడుతుండడం సంతోషంగా ఉందన్నారు. ఓబీసీసెల్ నాయకులు, ఈ సర్వేలో చురుగ్గా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, ఓబీసీసెల్ పట్టణ అధ్యక్షులు బండి మల్లేష్, నాయకులు అశోక్ యాదవ్, టీవీ గౌడ్, కృష్ణయ్య, గిరి గౌడ్, గోవర్ధన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు

- బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి



నవ తెలంగాణ మిడ్జిల్

రైతులు వాన అనక ,ఎండనక ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల చేతిలో మోసపోకూడదని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని ప్రభుత్వమే మద్దతు ధర ద్వారా ఒడ్లు కొనుగోలు చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని వస్పుల, దోనూర్ గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తంగెళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ కూడా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని రైతులకు సూచించారు. కొంతమంది దళారులు గ్రామాలకు వచ్చి రైతులను మోసం చేస్తారని వారి మాటలను నమ్మి పండించిన పంటను దళారులకు అమ్ముకోవద్దని రైతులకు సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాల ధాన్యాన్ని అమ్మిన వెంటనే రైతు ఖాతాలలో ప్రభుత్వము మద్దతు ధర చెల్లించి రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకటయ్య, కృష్ణ యాదవ్ ,మల్లయ్య, మల్లేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ముందు వ్యక్తి ఆత్మహత్యయత్నం

నవతెలంగాణ బాలానగర్



కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి మంగళవారం రాత్రి పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని ఎస్సై తిరుపాలజీ తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం బాలానగర్ మండల పరిధిలోని మూతి ఘనపూర్ గ్రామానికి చెందిన ఖలీమ్. తండ్రి సలీం. తల్లి కోహ్లీ బేగం తాగడానికి డబ్బులు ఇవ్వక పోవడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య కాజా బేగం బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాగిన మైకంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని భార్య ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు

ఈఎంఆర్ఐ 108లో ఉద్యోగ నియామకాలు

జడ్చర్ల : జడ్చర్ల పట్టణంలోని ఎంపీడీవో కార్యాల నందు 108 ఆఫీసులో ఈనెల 9వ తారీఖున ఎంఆర్ఐ 108 అంబులెన్స్ లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుంది. అభ్యర్థులు MLT, GNM, DMLT,ANM,BSC లైఫ్ సైన్స్ చేసి ఉండాలన్నారు.ఆసక్తి కల అభ్య ర్థులు ఉదయం పది గంటల నుండి ఆఫీస్ నందు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ హాజరు కావాలన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులు తెలంగాణలో ఎక్కడనైనా పనిచేయాల్సి ఉంటుందని ప్రోగ్రాం మేనేజర్ రవి కుమార్ తెలిపారు.మరిన్ని వివరాల కొరకు 9491271103, 9100799527 ఫోన్ చేయాల్సిందిగా కోరారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-మిడ్జిల్

ఈనెల 8 9 తేదీలలో జడ్చర్లలో జరుగుతున్న సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు తరలివచ్చి విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలోని ఈదమ్మ గుడి దగ్గర కార్మికులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మిక హక్కుల కోసం, కార్మికుల జీతాల పెంపుదలకై ,కనీస వేతనాల అమలు కోసం ,కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు నెలకి రూ.26 వేలు ఇవ్వా లన్నారు.రైతులకు రైతు భరోసా తక్షణం విడుదల చేయాలన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి వడ్లకు బోనస్ 500 రూపాయలు చెల్లించాలని, పత్తికి అంత ర్జాతీయ మార్కెట్ ప్రకారం ధరలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సాగర్లు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా నాయకులు కేశవులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు జంగయ్య, వెం కటయ్య, బాలస్వామి, యాదయ్య, తిరుపతయ్య, అచ్చులయ్య ,,ప్రశాంత్ ,కిష్టయ్య ,రమేష్ చెన్నయ్య పాల్గొన్నారు .

మహమ్మదాబాద్ : జడ్చర్లలో జరుగుతున్న సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం



చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు గుండుమల్ల నర్సిములు పిలుపునిచ్చారు.బుధవారం మండలంలోని జూలపల్లి గ్రామంలో మహాసభ గోడ పత్రికను విడుదల చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. 8,9 తేదీల్లో జడ్చర్ల పట్టణంలో కార్యకర్తలు,రైతులు,కార్మికులు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాజు,పాండు, అంజిలయ్య, వెంకటేష్,చెన్నయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఇంటింటికి సమగ్ర కుటుంబ సర్వే

- ఇండ్ల జాబితా తయారీ పారంభం
- ప్రారంభించిన కలెక్టర్ ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే(సామాజిక,ఆర్థిక,విద్యా, ఉపాధి,రాజకీయ,కుల సర్వే) అన్ని గ్రామాల్లో ప్రారంభం అయింది. బుధవారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో యెనుగొండ(5 వ వార్డ్) ఇండ్ల జాబితా తయారీ కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ,మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి లు పాల్గొని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో బాగంగా ఈ నెల 6,7,8 తేదీల్లో ఎన్యూమ రేటర్ లు ఇండ్ల జాబితా తయారీ,ప్రతి ఇంటికి స్టికర్ అంటించడం జరుగుతుందని అన్నారు. ఈ సర్వే లో వివిధ శాఖల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొంటారని, ఉపాధ్యాయులు ఉదయం పాఠశాల కు హహరై మధ్యాహ్నం నుండి సర్వే లో పాల్గొం టారని తెలిపారు.సర్వే కు వచ్చిన ఎన్యూమరేటర్ లకు ఇంటి యజమానులు,కుటుంబ సభ్యులు పూర్తి సమాచారం అందించి సహకరించాలని తెలిపారు .ప్రజలు ఆధార్ కార్డు,రేషన్ కార్డు దగ్గర ఉంచు కోవాలని సర్వే సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని కోరారు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు రాజకీయంగా ఆర్థికంగా



సామాజికంగా ప్రయోజనాలు కల్పిం చేందుకే సోషియో ఎకనామికల్ సర్వే చేస్తున్నా మని స్పష్టం చేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు సంపద అందించే ప్రభుత్వమని, అందుకే అర్హులైన పేదలను గుర్తించి, వారికి చెందాల్సిన హక్కు అందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి చెందిన సమగ్రమైన సమాచారాన్ని సేకరించి అసలైన పేదలకు ప్రభుత్వం నుంచి ఇచ్చే సంక్షేమ పథకాలు ఇంకా సమర్థ వంతంగా అందించేందుకు ఈ సర్వే ఉపయోగ పడుతుందని స్పష్టం చేశారు. ఏ ఒక్క పేద వాడు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశమే ఈ సమగ్ర కుటుంబ సర్వే అని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు వనజ, ఖాజా పాషా, శాంతయ్య , తిరుమల వెంకటేష్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

నవాబ్ పేట :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక సర్వే బుధవారం ప్రారంభించారు .మండల పరిధిలోని యన్మంగండ్ల రుద్రారం కొండాపూర్ గురుకుంట తదితర గ్రామాల్లో జరిగిన సర్వే విదానాన్ని ఎంపీడీవో జయ రాం నాయక్ పరిశీలించారు.ఈ సందర్భంగా సామాజిక సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విధాలా కృషి చేయాలని సూచించారు. అనంతరం మండల రిసోర్స్ సెంటర్ లో సర్వే సంబంధించిన డాటా ఎంట్రీ విధానం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బద్రు నాయక్ ఏపీఓ జ్యోతి సూప రింటెండెంట్ గోవింద రెడ్డి ఎంఆర్పీ జనార్ధన్ జైపాల్ రెడ్డి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కులగణన బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభించారు. మొత్తం 63 మంది ఎనిమి లీటర్లు ఏడు మంది సూపర్వైజర్లు విధులు నిర్వహిస్తున్నారు. అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లను ఇంటికి అతికించారు. 3,800 ఇండ్లకు సిబ్బంది స్టిక్కర్లను అందించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు హర్షిత్ రాయి, నరసింహులు, మోహన్, తారా సింగ్ ఆనంద్, మండల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమం బుధవారం నుండి ప్రారంభించారు.బుధవారం బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో మండల అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ రెడ్డి. మండల డిప్యూటీ తహసీల్దార్ లికితరెడ్డి,మండల పరివేక్షాధికారి రాజశేఖర్ రెడ్డి గ్రామ కార్యదర్శి ఉషా కిరణ్ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. మండల పరిధిలోని 37 గ్రామ పంచాయతీలలో సర్వే కార్యక్రమం కొనసాగుతుంది.







రైతును రాజు చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్



రైతును రాజు చేయడమే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం దివిటి పల్లి రైతు వేదిక వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులు కావాలని ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తూ, రైతులను కావాలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వారు దళారీ వ్యవస్థను ప్రోత్సహించే విధంగా ప్రయత్నాలు చేస్తూ, రైతును గోసకు గురి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఇక వారి ఆగడాలు సాగవని, ఎవరు కూడా బీఆర్ఎస్ నాయకుల మాటలు విన వద్దని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల వరకు రైతులకు రుణమాఫీ అమలు చేసి, రైతును రుణ విముక్తి చేశామని ఆయన స్పష్టం చేశారు.రైతులకు మద్దతు ధరను కల్పిస్తున్నామని, మొట్టమొదటి సారిగా సన్నాలకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. చివరి గింజ వరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తామని, కొనుగోలు చేసిన 48 గంటల లోపే రైతు అకౌంట్ లోకి డబ్బులు జమచేస్తామని ఆయన స్పష్టం చేశారు.దళారుల ను నమ్మి మోస పోరాదని ఆయన రైతులకు సూచించారు. రైతులకు సేవ చేయాల్సిన సమయం వచ్చింది కాబట్టి రైతులకు అందరికీ ఒక కాల్ సెంటర్ ఏర్పాటు చేసి, రైతులందరూ మన ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం అమ్మే విధంగా రైతులను చైతన్యం చేయాల్సిన బాధ్యత డైరెక్టర్ల మీద ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, కౌన్సిలర్లు హన్మంతు,ఖాజా పాషా, చిన్న, నాయకులు శివశంకర్, జె.చంద్రశేఖర్ , చెర్ల శ్రీనివాస్, అనుపటి ఆంజనేయులు, శ్రీనివాస్ యాదవ్, శివప్రసాద్ రెడ్డి, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

కళ్యాణ లక్ష్మి,శాధీముభారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ- నవాబ్ పేట..



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని కళ్యాణ లక్ష్మి శాధీ ముభారక్ చెక్కులు 24మంది లబ్దిదారులకు తహ శీల్దార్ శ్రీనివాసులు మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యం లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 18సంవత్సరాలు నిండిన పేద కుటుంబాలకు చెందిన యువతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి సూపరింటెండెంట్ గాయత్రి గిర్దావార్‌లు కిరణ్ కుమార్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది వెంకటయ్య ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్రయ్య, నాయకులు తులసి రాం నాయక్ ,కోట్ల రాజేష్ ,శ్రీహరి, పాల్గొన్నారు.

గత పదేళ్లలో ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమిలేదు

- ఆటోడ్రైవర్స్ యూనియన్ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములుయాదవ్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు చేసిందేమిలేదని ఆటో డ్రైవర్స్ యూనియన్ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరా పార్కులో జరిగిన ఆటోజేఏసీ ధర్నాలో కేటీఆర్ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.రోడ్డు సేఫ్టీ బిల్లుతో ఆటో డ్రైవర్లపై రోజుకు రూ.50 చొప్పున ఫెనాల్టీ వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవాచేశారు. నాడు ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని విస్మరించారని, ఇప్పుడు కేటీఆర్ మాటలు హాస్యాస్పదంగా ఉందన్నారు.ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు షేక్ బాబుమియా, నాయకులు హాష్మి, రాజు, అబ్దుల్ ఖాదర్, కృష్ణారెడ్డి, సత్యం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
గురువారం | నవంబర్ 7, 2024 | www.navatelangana.com

ఆల నిర్మాణానికి మాజీ మంత్రి రూ.5 లక్షల విరాళం


ఆలయ పనులు పరిశీలిస్తున్న నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని మూడో వార్డు పాత బజార్‌లోని వీరాంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రూ. 5లక్షల విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణ కమిటీ ఆహ్వానం మేరకు బుధవారం ఆయన ఆలయ నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో వీరాంజనేయ స్వామి ఆలయం రోడ్డుకంటే కిందికి కావడంతో ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నారని అందుకు తన వంతు సహాయ సహకారం ఉంటుందన్నారు. ఆయన వెంట నీలస్వామి, మాజీ కౌన్సిలర్ వసంతా శ్రీనివాసులు, బీఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు జాత్ను నాయక్, పరంజ్యోతి, మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, లక్ష్మణ్, శివ, తోట శ్రీను తదితరులు ఉన్నారు.

సైబర్ క్రైంపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీసులు సైబర్ క్రైంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ గుట్కా, పోగాకు, పాన్ పరాగ్, డైజోఫాం లాంటి మత్తు పానీయాలకు, అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. పాఠశాల స్థాయిలో ప్రహరీ క్లబ్ ఏర్పాటు చేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎ.విష్ణువర్ధన్‌రావు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

• సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్


సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ.జబ్బార్

నవతెలంగాణ-వీపనగండ్ల

వీపనగండ్ల మండల కేంద్రంలో ఈనెల 10, 11 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రం లోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ ఉమ్మడి మండలంలోని మినీ ఎత్తిపోతల పథకా లకు మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలన్నారు. సింగోటం గోపాల్‌దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి పనులు ప్రారంభించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. జూరాల కాలువ ద్వారా చివరి ఆయకట్టు గ్రామాల రైతులకు సాగు నీరు అందించాలన్నారు. 98 జీవో భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయాలన్నారు. మహాసభలో రైతాంగ, కార్మిక, ప్రజల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించనున్నట్లు తెలిపారు. 10వ తేదీన నిర్వహించే బహిరంగ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, సాగర్ హాజరవుతున్నారన్నారు. మహాసభల విజయవంతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహా సభలు నిర్వహించే ప్రాంగణాన్ని పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, బాలస్వామి సీపీఎం మండల కమిటీ సభ్యులు మౌలాలి, బాలాగౌడ్, సీహెచ్ వెంకటయ్య, రవిప్రసాద్, ఖాజా హుస్సేన్, రాముడు, నిరంజన్, ఆశన్న, వి.కృష్ణయ్య ఆది, లక్ష్మణ్ నవీన్, నరసింహ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గట్టాలి

• సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు


ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ- వీపనగండ్ల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు అన్నారు. చిన్నంబాయి మండల కేంద్రంలోని రత్నగిరి కాలనీలో బుధవారం సీపీఎం కార్యకర్తలు పార్టీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు ఎకరాకు రూ.20 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణలో, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కార్పొరేట్ సంస్థలకు రాయితీలు కల్పిస్తూ పేద ప్రజలపై బారాలు మోపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వీపనగండ్లలో ఈనెల 10,11 తేదీల్లో నిర్వహించే సీపీఎం జిల్లా మూడో మహాసభల్లో జిల్లాలో మూడు సంవత్సరాల్లో సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలపై చర్చించి భవిష్యత్‌లో చేపట్టే కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సాగర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యే మహాసభలకు మండల ప్రజలు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నంబాయి మండల కార్యదర్శి వెంకటేష్, మండల మాజీ కార్యదర్శి రాజేందర్ గౌడ్, మండల నాయకులు కుమార్ నాయకులు నీరేటి శివుడు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం కార్యకర్తల ఇంటింటి ప్రచారం


ఇంటింటి ప్రచారం చేస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ -వీపనగండ్ల

సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలంటూ బుధవారం పార్టీ కార్యకర్తలు మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.కృష్ణయ్య, మండల కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, నాయకులు తిరుపతయ్య, కావలి శ్రీనివాసులు, రంగసామి, వంక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్‌ను పరిశీలించిన నాయకులు

నవతెలంగాణ -పెబ్బేరు


విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్‌ను బుధవారం పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు హాస్టల్ పరిసరాలు, మరుగుదొడ్లను పరిశీలించారు. భోజనం రుచికరంగా ఉంటుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డెన్ అమృత సాగర్ హాస్టల్‌లో ఉన్న సమస్యలను వారికి వివరించారు. సమస్యలు విన్న కాంగ్రెస్ నాయకులు నాలుగు ఫ్యాన్లు అందజేస్తామన్నారు. ప్రభుత్వ హాస్టల్స్‌లో డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచడంపై వసతి గృహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు మోతే రాముడు, రామన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు బుర్ర మోని రాములు యాదవ్, యుగంధర్‌రెడ్డి, దయాకర్ రెడ్డి, బీరం రాజ శేఖర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు 108 సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ

నవ తెలంగాణ -వనపర్తి

ఈఎం ఆర్ ఐ (108) సంస్థలో ఉద్యోగ నియామకం కోసం గురువారం ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రోగ్రాం మేనేజర్ రవి కుమ్మరి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికట్లు, ఒకసెట్ జిరాక్స్ కాపీతో వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి 108 జిల్లా కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిర్వహించే ఇంటర్వ్యూకి హాజరు కావాలని పేర్కొన్నారు. వివరాలకు 9000001674 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

తప్పులు లేకుండా నమోదు చేయాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి
• ఆత్మకూరు, అమరచింత మండలాల్లో కుంటుంబ సర్వే పరిశీలన


బాలకిష్టాపూర్‌లో సర్వే తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ సురభి

నవతెలంగాణ- ఆత్మకూరు/వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్, అమరచింత మున్సి పాలిటీలోని 8వ వార్డు, మదనాపురం మండల పరిధిలోని బాలకిష్టాపూర్‌లో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి బ్లాక్‌లో సర్వే మొదలు పెట్టాలని, సర్వే గురించి గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలన్నారు. ఎన్యూమరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికీ స్టికర్లు వేయాలని సూచించారు. సర్వేలో భాగంగా ఇళ్లకు వేస్తున్న నెంబర్లను సరిగా వేయాలన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో ఎన్ని బ్లాక్స్ ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించగా, 31 బ్లాక్స్ ఉన్నాయని, వాటిలో 26 బ్లాక్స్‌కి టీచర్లు ఎన్యూమరేటర్లుగా ఉన్నారని మున్సిపల్ కమిషనర్ వివరించారు. టీచర్లు పాఠశాల సమయం ముగిశాకే సర్వేలో పాల్గొనాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి సుబ్బారెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్, తాసీల్దార్ షేక్ చాంద్ పాషా, ఎంపీడీవో సుజాత, ఎంపీఓ శ్రీరామ్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

తేమశాతం పకడ్బందీగా పరిశీలించాలి

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తేమ శాతం పకడ్బందీగా పరిశీలించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రం, మదనాపురం మండల పరిధిలోని గోపన్‌పేటలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ఫ్యాన్లు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. కలెక్టర్ స్వయంగా డిజిటల్ కాలిబర్ మీటర్ ద్వారా సన్నాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. తాలు చెక్ చేసే విధానాన్ని ప్రతి ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి తెలుసుకోవాలన్నారు. తాలు చెక్ చేసే విషయమై పీపీసీ ఇన్‌చార్జిలకు మరోసారి శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. సాయంత్రానికి హార్వెస్టర్ల నిర్వాహకులతో మీటింగ్ ఏర్పాటు చేయాలని, వరి కోతల అంశంపై వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి మిల్లర్లు అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లై డీఎం ఇర్ఫాన్, డీసీఎస్ఓ కాశీవిశ్వనాథ్, ఎంపీడీవో సుజాత, తహసీల్దార్లు తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీల ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీలు

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. అనంతరం డీడబ్ల్యూఓ లక్ష్మమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు పుట్ట ఆంజనేయులు, యూనియన్ జిల్లా అధ్యక్షుడు శారద మాట్లాడుతూ నవంబర్ 4న అంగన్వాడీ టీచర్లతో ఐసిడిఎస్ అధికారులు, మంత్రి సమక్షంలో హైదరాబాద్ సచివాలయంలో చర్చలు జరిపినట్లు ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ,ప్రింట్ మీడియాలో వచ్చింది. ఈ చర్చలకు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్‌లో పెద్ద సంఘమైన మా యూనియన్ ఆహ్వా నించకపోవడం రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రజాస్వామిక చర్య అని అన్నారు. అంగన్వాడీల సమ స్యల పరిష్కారం కోసం నిరం తరం పోరాటాలు నిర్వహిస్తున్న మా యూనియన్ విస్మరించడమంటే రాష్ట్రంలోని అంగన్వాడీల సమస్యలను విస్మరించడ మేనన్నారు. గత ప్రభుత్వం చర్చలకు అన్ని సంఘాలను పిలిచేదన్నారు. గత ప్రభుత్వం కంటే మెరుగైన పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదన్నారు. క్రచ్ కేంద్రాల ప్రారంభం తక్షణమే ఆపి విధివిధానాలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ విధానాలను అన్ని యూనియన్లు అంగీకరించిన తర్వాతే అమలు చేయాలని, ఈ కేంద్రాల్లో ఎన్జీవో జోక్యం తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ చర్యలు రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలను పక్కదారి పట్టించడం తప్ప మరొకటి కాదని విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షురాలు జ్యోతి, జిల్లా నాయకులు సుమతి, తస్లీమ్ , పుష్ప, అరుణ, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి


శ్రీరంగాపూర్ మండలంలో..

నవతెలంగాణ- వనపర్తి రూరల్

పెద్దమందడి మండలం మోజర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు కొత్త కాపు రామకృష్ణారెడ్డి,పెద్దమందడి సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, పెద్దమందడి మండల కాంగ్రెస్ నాయకులు, మోజర్ల గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

అత్మకూరు, అమరచింతలో...

ఆత్మకూరు: ఆత్మకూర్, అమరచింత మండలాల్లో ఏర్పాటు చేసిన వరి కోనుగోలు కేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకురు పిఎసిఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, మార్కెట్ కార్యదర్శి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కేశం నాగరాజ్ గౌడ్, పరమేష్, తులసి రాజు, నల్లగొండ శ్రీనివాసులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు: శ్రీరంగాపూర్ మండలంలోని తాటి పాముల, జానంపేట, సేరుపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను బుధవారం మార్కెట్ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీహరిరాజు, గౌని యుగంధర్ రెడ్డి, రాజు గౌడు, ఐకెపి అధికారులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ- పెబ్బేరు


ఎంపికైన విద్యార్థితో ఉపాధ్యాయులు

పెబ్బేరు జెడ్పీ బాలల ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి జి.జగదీష్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఎ.విష్ణవర్ధన్ రావు, పీడీ యం.కుర్మయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పెబ్బేరులో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో అండర్ -17 బాలుర విభాగంలో జగదీష్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 7 నుంచి 9 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా మాదా పూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థి పాల్గొనన్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా విద్యార్థి జగదీష్‌ను ఉపాధ్యాయులు నరసింహ గౌడ్ , డి.కృష్ణయ్య, రంగారెడ్డి, ఇంద్రారావు, బీసన్న, శ్రీవిద్య, అరుణ, నాగమణి, మన్నెమ్మ ప్రసన్న కుమారి, షర్మిష్టదేవి, నరసింహ, జి.రవి, వాణీశ్రీ, పరిమళ, జయ తదితరులు అభినందించారు.

ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు సన్మానం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాసును బుధవారం గౌడ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పలుస శ్రీనివాస్ గౌడ్ ,గౌరవ అధ్యక్షులు వామన్ గౌడ్, సలహాదారులు, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, ఉపాధ్యక్షులు అల్లాడి భగవంతు గౌడ్, నాగవరం వెంకటేష్ గౌడ్, సంగమేశ్వర్ గౌడ్, కాటమణి కృష్ణగౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండా శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల బాలరాజు, మీడియా కన్వీనర్ పురేందర్ గౌడ్ ఉన్నారు.

ముదిరాజుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ- పెబ్బేరు

ముదిరాజుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి అన్నారు. బుధవారం పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలోని కృష్ణానది బ్యాక్ వాటర్ ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి ఆమె 10 లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డీఎంపై చర్యతీసుకోవాలి

• బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



నవతెలంగాణ- వనపర్తి

సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డిఎం ఇర్ఫాన్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి అతనిపై కఠిన చర్య తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఇర్ఫాన్ పని చేసిన ప్రతి చోట అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని, ఆయన అవకతవకలపై ఇప్పటికే రెండు సార్లు సస్పెండ్ అయ్యారని, అయినా తీరు మార్చుకోకుండా వనపర్తిలోనూ అవినీతి జోరు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అయనను ప్రభుత్వం ఇటీవలే బదిలీ చేసినా ఉత్తర్వులు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. కొత్త అధికారిని రానివ్వకుండా అవినీతి సొమ్ముతో ఉన్నతాధికారులను మచ్చిక చేసుకుని ఆటలు ఆడుతున్నాడని మండిపడ్డారు. డీఎంగా చేసిన వ్యక్తికే అనుభవం లేదని వంకలు పెడుతున్నారని, పనిచేసిన ప్రతీ చోటా అయితే సస్పెన్షన్ లేకపోతే నోటీసులు అందుకున్న చరిత్ర ఇర్ఫాన్ కు ఉందన్నారు. ఇక్కడ మిల్లర్లతో కుమ్మక్కై. బదిలీ అయినా వెళ్లకుండా నాటకాలు ఆడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బుల కోసం మిల్లర్లను కూడా ఒత్తిడికి గురి చేస్తున్నట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయని, కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌కు ఈ తతంగం తెలియడం లేదా అని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా వనపర్తిలో జాయిన్ అవ్వడమే కాకుండా జీతం తీసుకుంటున్నాడని దీనిపై కూడా విచారణ జరిపించాలన్నారు. ఇర్ఫాన్‌పై వెంటనే చర్యలు తీసుకోకపోతే అతనిపై సివిల్ సప్లయ్ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

కురుమూర్తి స్వామి ఆభరణాల ఊరేగింపు

• పాల్గొన్న మక్తల్, దేవరకద్ర ఎమ్మెల్యేలు, కలెక్టర్


ఊరేగింపులో పాల్గొన్న మక్తల్, దేవరకద్ర ఎమ్మెల్యేలు శ్రీహరి,జీఎంఆర్

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో బుధవారం కురుమూర్తిస్వామి ఆభరణాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అలయ కమిటీ, దేవాదాయశాఖ అధికారులు అమరచింత పట్టణం నుండి స్వామివారి వస్త్రాలతో ఆత్మకూరులోని ఎస్బీఐ బ్యాంకుకు చేరుకొని అక్కడ స్వామి ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భాజా భజంత్రీలు, డప్పు మేళాలతో ఊరేగింపుగా కురుమూర్తిస్వామి ఆలయనికి తరలించారు. ఆభరణాల ఊరేగింపులో వనపర్తి కలెక్టర్ ఆదర్శ సురభి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే.నాగరాజుగౌడ్, కే.ప్రశాంత్ కుమార్ రెడ్డి, పట్టణ ప్రజలతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో వనపర్తి ఎమ్మెల్యే


ఎమ్మెల్యే మేఘారెడ్డిని సన్మానిస్తున్న మహారాష్ట్ర నాయకులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మహారాష్ట్రలోని దిగ్రస్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా వెళ్లిన ఆయనను బుధవారం మహారాష్ట్ర యావత్మాల్ జిల్లాలో ఎంపీ సంజయ్ దేశముఖ్, పవన్ జైస్వాల్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గం లోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాణిక్‌రావు టాక్రేను భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, శివసేన, ఎన్సీపి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల్లో ప్రభుత్వ అలసత్వం

• మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ

నవతెలంగాణ -పెబ్బేరు


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

పెబ్బేరు నుండి వనపర్తి రోడ్డు విస్తరణ పనుల్లో ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మా ట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా రోడ్డు విస్తరణ పనులపై నిర్లక్ష్యం చేస్తున్నారని ఆమె విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి ఉంటే విస్తరణ పనులు ఇదివరకే పూర్తి చేసి ఉండేవారమన్నారు. రోడ్డు విస్తరణ పనుల జప్యంతో పట్టణ ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదన్నారు. పనులను ప్రారంభించకపోవడంతో గుంతల మయమైన రోడ్లపై రోజూ ప్రమాదాలు జరు గుతున్నాయన్నారు. విద్యుత్ స్తంభాలు మార్చడం కోసం రూ.20 లక్షలు ఖర్చు అవుతుందని అందుకు రూ. 10 లక్షలు తన నిధులు ఇస్తానని మిగతా రూ. 10 లక్షలు మున్సిపాలిటీ ఇవ్వాలని కలెక్టర్ చెప్పారని గుర్తు చేశారు. మున్సి పాలిటీ నుంచి నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని త్వరగా రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వ పెద్దలను కోరారు. సమా వేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి, కౌన్సిలర్లు పార్వతీ మహేందర్ గౌడ్, సుమతి ఎల్లయ్య పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ కోసం విరాళాలు

నవతెలంగాణ -పెబ్బేరు


విరాళం అందజేస్తున్న మాజీ ఎంపీపీ

పెబ్బేరు పట్టణంలోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయం ఆవరణలో ని కమ్యూనిటీహాల్ అభివృద్ధి కోసం దాతలు విరాళాలు అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. తిమ్మాపురం నారాయణ (గురుస్వామి) 200 సిమెంట్ బస్తాలు, చిన్నంబావి మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి రూ.25వేలు, దాసరి జమ్ములమ్మ, కుమారులు రూ.10,116, ఎస్.నాగిరెడ్డిరూ.10,116, డాక్టర్ మద్దిలేట రూ.10,116, సురేష్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ రూ.10వేలు, మోహన్ టీచర్ 5,016, పరుశరాముడు 5,016, తాటిపాముల బాలరాజు 5016, కూరగాయల ప్రభు 5,016, రోహిత్ కుమార్ 5,016, పెద్ద పెంటయ్య 5016, పి.సతీష్ కుమార్ 5000, ధూపం రంగస్వామి రూ.5వేలు, ఎన్. మేస్త్రి రాములు 5వేలు, నజియా కౌసర్ 5వేలు, మైబు 2వేలు, కే.వెంకటరావు 2వేలు, వీ.శ్రీనివాసులు కంకర అందజేసినట్లు తెలి పారు. విరాళాల ద్వారా అయ్యప్ప దీక్షాపరులు, భక్తుల సౌకర్యార్థం ఆలయం సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మించనున్నట్లు తెలిపారు.

వసతి గృహ విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ -వనపర్తి



విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ ఏ, బీ, బాలుర కళాశాల వసతి గృహ విద్యార్థులకు కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రాచాల రష్మిక రెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుబ్బారెడ్డి హాజరై మా ట్లాడారు. ఈ కార్యక్రమంలో కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్.అంజనేయులు, ఎస్. నరేందర్ రెడ్డి వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | నవంబర్ 07, 2024 | www.navatelangana.com

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యమాట్లాడుతూ అంజనేయులు మాట్లాడుతూ పాఠశాలలు రీఓపెన్ అయ్యి ఎన్ని నెలలు గడిచిన మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం విడుదల చేయడం లేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కింది స్థాయి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం లేదని ఆయన మండిపడ్డారు. కార్మికులకు మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించిన బిల్లులు సకాలంలో రాకపోవడంతో మూడు రూపాయల వడ్డీకి డబ్బులు తెచ్చి విద్యార్థులకు భోజనాలు వడ్డిస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం 10000 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బాలస్వామి, మధ్యాహ్న భోజన కార్మికులు నిర్మలమ్మ, శాంతమ్మ, కలమ్మ, జహీదా బేగం, నిరంజన్, అన్నపూర్ణ, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ -కల్వకుర్తి

మునిసిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సి సి రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తదితరులు బుధవారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఈ నిధులు మంజూరు అయినట్లు స్థానిక నాయకులు తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్ర మాలు చేపడుతున్నట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కల్వకుర్తి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, స్థానిక కౌన్సిలర్ గోపిరెడ్డి లక్ష్మీ చిన్న రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ గోరెట శ్రీనివాసులు, శానవాజ్ ఖాన్, సైదులు గౌడ్, రామకృష్ణ, సంతు యాదవ్, దున్న సురేష్, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాన్ని నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ - తెలకపల్లి

మద్యం సేవించి ద్విచక్ర వాహనాన్ని నడిపిన వ్యక్తికి జైలు శిక్ష పడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన ఎం కృష్ణ అనే వ్యక్తి 28-5-2024 న సాయంత్రం తెలకపల్లి గ్రామ శివారులో గల రాకొండ గ్రామానికి వెళ్ళు దారిలో శివగంగ ఫంక్షన్ హాల్ దగ్గర ఎస్సై పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేయుచుండగా కృష్ణ తన ద్విచక్ర వాహనాన్ని త్రాగిన మైకంలో నడుపుతూ వస్తుండగా అతనిని ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసి కేసు నమోదు చేసి బుధవారం తేదీ 06/11/2024 న నాగర్కర్నూల్ మార్నింగ్ కోర్టు న్యాయమూర్తి రామయ్య ముందు సదరు వ్యక్తిని హాజరు పరచగా కృష్ణకు 10 రోజుల జైలు శిక్ష మరియు 500/- రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

ఆంజనేయ స్వామి గుడిలో సీఎం సతీమణి ప్రత్యేక పూజలు

నవ తెలంగాణ- వంగూరు



వంగూరు మండలంలోని కొండా ఒడ్డిపల్లి సొంత గ్రామంలో బుధవారం ఆంజనేయ స్వామి గుడిలో నిర్వహించిన పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం సతీమణి తో పాటు సోద రులు జగేల్ రెడ్డి కృష్ణారెడ్డి దంప తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణతో గోపూజ గణపతి పూజ పుణ్య ప్రవచనం, పంచాంగవ్య ప్రసనం, రక్షాబంధనం, ఆరాధన పూజ మహా మంగళ హారతి, నవగ్రహ దేవత హెూమం, అంకు రార్పణ, వంటి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ పెద్దలు వేమారెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి లాలు యాదవ్ పర్వతాలు రాములు వెంకట్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

ఇర్విన్ రిజర్వాయర్ కోసం అజిలాపూర్ లో ప్రజాభిప్రాయ సేకరణ..

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని అజలాపూర్ గ్రామంలో మాడుగుల మండలం ఇర్విన్ గ్రామంలో నిర్వహించ తలపెట్టిన రిజర్వాయర్ నిర్మాణ పనుల ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం వెల్దండ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్తీక్ కుమార్ , అధికారుల బృందం గ్రామస్తులు తెలియజేసిన సూచనలు సలహాలు వారి అభిప్రా యాలను నోటీస్ చేశారు. రిజర్వాయర్ నిర్మాణంతో ఎంతోమందికి మేలు జరుగుతుందని అందుకోసం గ్రామంలో 180 ఎకరాల పొలం ముంపు కు గురికా నందన్నారు.రిజర్వాయర్ నిర్మాణ పనుల కోసం ఎలాంటి అవం తరాలు లేకుండా రైతులు సహకరిం చాలని ముంపు ప్రతి రైతుకు నష్ట పరిహారం ప్రభుత్వం ద్వారా వచ్చేలా చొరవ తీసు కుంటామని తహసిల్దార్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్ , ఆర్ఐ శంకర్,సర్వేయర్ శ్రీధర్‌రెడ్డి అధికారులు ఉన్నారు.

సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే

నవతెలంగాణ కందనూలు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే లో భాగంగా నాగర్ కర్నూల్ మండలంలో శ్రీపురం గ్రామంలో స్థానిక ఎంపీడీవో కోటేశ్వర్ ఎంపీవో భరత్ కుమార్ పంచాయతీ కార్యదర్శి దేవేందర్ టీచర్స్ గ్రామంలో పర్యటించి హౌస్ లిస్టింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గారు ఇన్వర్టర్ కు తగు సూచనలు జారీ చేశారు.మండలంలో 18 గ్రామ పంచాయతీలకు గాను సర్వే నిర్వహించేందుకు సిబ్బందిని నియమించడం జరిగింది 77 మంది ఎనిమల లెటర్స్. 10 మంది సూపర్ వేసర్లు గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖలో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు

- ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించనున్న పూర్వ విద్యార్థులు.

అచ్చంపేట : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థులు ప్రస్తుతం వివిధ శాఖలో రాష్ట్ర సయిలో ఉన్నత అధికారి హెూదా లో ఉన్నారు. వారు శుక్రవారం నేడు చదువుకున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సందర్శించనున్నారు.1970-75లో అచ్చంపేట హైస్కూల్, జూనియర్ కళాశాలలో గణపతి రెడ్డి రోడ్ల భవనాల శాఖ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారి, బి.నర్సింహ శర్మ అడిల్ సొలిసిటర్ జనరల్, డాక్టర్. వి. విష్ణువర్ధన్ రెడ్డి ప్రాక్టీసింగ్ ఫిజీషియన్, ఎస్. జగదీశ్వర్ రెడ్డి రిటైర్డ్ జనరల్ మేనేజర్ ఎస్బిఐ, రాఘవ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయుడు, జలంధర్ రెడ్డి అనూష ప్రాజెక్ట్ మేనేజింగ్ డైరెక్టర్, చదివారు.వీరు 1970-1975 బ్యాచ్‌కి చెందిన అనేక మంది స్నేహితులతో పాఠశాల కళాశాలలో సందర్శించనున్నారు.

నూరేండ్ల నా ఊరు గేయ కావ్యానికి గాయకుల ఎంపిక



బిజినేపల్లి : ఉమ్మడి మహ బూబ్నగర్ జిల్లాలోని ఉన్నటువంటి గాయని గాయకుల ఎంపిక నవంబర్ 9న రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ తెలంగాణ చౌరస్తాలో సమ యం 10.30 గంటల మహ బూబ్‌నగర్ ఉంటుందన్నారు. ఇందులో చారిత్రక పాటలు సమాజం లో ఉన్నటు వంటి రుగ్మతలపై పాడే అవకాశం కల్పించిన కవి గాయకులు వరంగల్ శ్రీనివాసులు తెలిపారు. కవి గాయకులు సంగీత దర్శకులు వరంగల్ శీనన్న రచించిన కనీసం 100 సంవత్సరాల పల్లె చరిత్ర గ్రామీణ సాంస్కృతి సాంప్రదాయాలను మానవ విలువలను చాటి చెప్పే విధంగా అప్పటి యాస భాషలో ఉన్నటువంటి పద్ధతులను ఇది భావితరాలకు అందుబాటు చేయాలని ఉద్దేశంతో243 చరణాల గేయాలను 243 మంది గాయకులతో పాడించి చరిత్రలో నిలిచి పోవాలన్నారు.కార్యక్రమంలో గాయకులు శివ నాగులు, జయప్రకాష్ విజయ కాంతు దప్పు లక్ష్మణ్ రామచందర్ బోనాసిరాజు పాల్గొన్నారు.

ఎస్సీ బాలుర హాస్టల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్

నవతెలంగాణ - బల్మూరు



మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని బాత్రూం తలుపులు లేవని బాత్రూం పరిశుభ్రంగా తలుపులు బిగించి వాటర్ సప్లై అయ్యేటట్టుగా వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను దేశనాయక్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహం లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశీలించారు. విద్యార్థు లచే స్థానిక సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాటర్ సప్లై లేదని చలికాలంలో విద్యార్థులకు రావలసిన దుప్పట్లు రాలేదని ఫిల్టర్ నీళ్ల సౌకర్యం కల్పించాలని విద్యార్థులు కాస్మోటిక్ చార్జీల్లే రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే కాస్మోటిక్ రిలీజ్ చేసి విద్యార్థులకు సహజ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శంకర్ నాయక్ నాయకులు గోపాల్ నాగరాజు గోపాల్ నాగరాజు సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విలువైన స్థలాన్ని రక్షించడంలో రెవెన్యూ అధికారులు విఫలం.?

నవతెలంగాణ అచ్చంపేట



ప్రభుత్వ స్థలంలో కంప తుమ్మ చెట్లను తొలగించి శుభ్రం చేసిన దృశ్యం.

అచ్చంపేట పట్టణం దినదినంగా అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వ స్థలాల పైన కొందరు రాజకీయ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్ను పడింది. రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని పట్టణ ంలో జోరుగా చర్చ జరుగుతుంది. ప్రధానంగా పట్టణంలోని నాగర్ కర్నూల్ రోడ్డులో 293 సర్వే నెంబర్లు 4 ఎకరాల 20 రెండు గుంటలు ప్రభుత్వ భూమి ఉందని రెవెన్యూ రికార్డులు చెప్తున్నాయి. కొందరు రాజకీయ నాయకులు గత 15లుగా ఈ భూమిని కబ్జా చేయడానికి కుట్రలు పండుతున్నారు. విలువైన కోట్లు విలువచేసే ప్రభుత్వ స్థలాలను రెవెన్యూ అధికారులు రక్షించడం వారి బాధ్యత. కానీ అచ్చంపేట రెవెన్యూ అధికారులు ఆ భూమిని ఇతర ప్రైవేటు వ్యాపారులు కొందరు కబ్జా చేయడానికి కుట్రలు చేస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని పట్టణ ప్రజలు చర్చించు కుంటున్నారు. 393 సర్వే నెంబర్లో గల ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు కంప తుమ్మ చెట్లను తొలగించి చదును (శుభ్రం) చేశారు. గత 15 ఏళ్లుగా ఈ భూమిపై కొందరు రాజకీయ నాయకులు ఆక్రమించుకొని ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నవతెలంగాణ సేకరించిన వివరాల ప్రకారం 293 సర్వే నెంబర్లు నాలుగు ఎకరాల 22 గుంటల ప్రభుత్వ భూమిని 20 ఏళ్ల క్రితం రిటైర్మెంట్ ఆర్మీకి ఇచ్చినట్లు తెలిసింది. ఆ కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడం వల్ల పట్టణంలోని కొందరు రాజకీయ పార్టీల నాయకులు కుమ్మక్కై రెవిన్యూ అధికారులకు డబ్బులు ఆశ చూపి అక్రమంగా పట్టా చేసుకొని ఇతరులకు విక్రయించినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజా ప్రయోజనాల కోసం అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ స్థలం కోత కారణంగా కొన్ని అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయి. ఇలాంటి విలువైన కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలం ప్రవేట్ వ్యక్తులు కబ్జా చేస్తుంటే రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని అచ్చంపేట ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం పైన జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని అచ్చంపేట ప్రజలు కలెక్టరుకు విజ్ఞప్తి చేస్తున్నారు.

బీసీ కాలనీలో నివాసముంటున్న ఇళ్ల లబ్ధిదారులను క్రమబద్ధీకరించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో నివాసముంటున్న ఇళ్ల లబ్ధిదారులను క్రమబద్ధీకరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కూచుకున్న దామోదర్ రెడ్డి కి, తహసీల్దార్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వర్ధం పర్వతాలు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో ఎర్రజెండా పార్టీ సిపిఎం ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పట్టి ఇళ్లస్థలాల పోరాటం నిర్వహిస్తే ప్రభుత్వం దిగివచ్చి బాధితులకు 110 గజాల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు చాలామంది ఇల్లు కట్టుకొని నివాసం ఉంటూ తమ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా అనేక సందర్భాలలో కాలనీలలో ఉంటున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని రోడ్లు మంచినీటి సౌకర్యం పాఠశాలప్రైమరీ హెల్త్ సెంటర్ దేవాలయం అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని ఎన్నో సందర్భాలలో అధికారులకు వినతి పత్రం ఇచ్చిన సమస్యలను గాలికి వదిలేసిందని ఆయన అన్నారు. సమస్యల సుడిగుండాల్లో నరకయాతన పడుతూ రోడ్లు సరిగా ఉన్నా లేకపోయినా అనేక కష్టాలు అనుభవిస్తూ గత 25 సంవత్సరాలుగా అదే కాలనీలో ఉంటూ లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేసుకుంటే ఇప్పుడు మాత్రం రెవెన్యూ అధికారులు ఈ భూమి అమ్మడానికి కొనడానికి వీలులేదని అట్టి వాటిని స్వాధీనం చేసుకుంటామని అధికారులు చెప్పి నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. ఈ నోటీసులు ఆధారంగా 25వ తేదీ నుంచి నోటీసులు పంపించడం 15 రోజులలోపు వాటికి సంజాయిషీ రాసి ఇవ్వమని చెప్పడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నివాసముంటున్న ఇళ్ళను క్రమబద్ధీకరించాలని కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, కందికొండ గీత, మండల కార్యదర్శి పొదిల రామయ్య ,మండల కమిటీ సభ్యులు కొంపల్లి అశోక్ ,రవి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ,వెంకటేష్ ,కురుమయ్య ,కాలనీవాసులు అంబేద్కర్ వెంకటయ్య ,కృష్ణయ్య ,బాలయ్య, లక్ష్మయ్య, మురళి, జ్యోతి, వెంకటమ్మ కృష్ణమ్మ ,అలివేల, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవంలో నల్లమల్ల టూరిజంపై చర్చ

నవతెలంగాణ -అచ్చంపేట



లండన్ దేశంలో ప్రపంచ పర్యటక దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో నాగర్‌కర్నూలు జిల్లా ఎమ్మెల్యేలు గద్వాల ,అచ్చంపేట, కల్వకుర్తి ఎమ్మెల్యేలు ఆ దేశంలో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలోని పేరుగాంచిన పర్యాటక ప్రదేశాల గురించి లండన్ పర్యాటకులకు మంత్రి, ఎమ్మెల్యేలు వివరించారు. ప్రధానంగా అచ్చంపేట నియోజకవర్గంలోని నల్లమల్ల అటవీ ప్రాంతం టైగర్ సఫారీ, కృష్ణా నది పొరవళ్ళు, మరెన్నో పురాతన అద్భుతమైన ఆలయాల చరిత్రపై, పకృతి సహజసిద్ధంగా ఏర్పడిన పర్యాటక ప్రాంతాల గురించి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వివరించారు. మద్దిమడుగు ప్రాంతంలోని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలలో కలిపే కృష్ణ నది వంతెనపైన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు తెలిపారు. అదే విధంగా కొల్లాపూర్ నియోజక వర్గంలోని సోమశిల ప్రాం తంలోని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అవదు నాతనమైన మంత్ర నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మం జూరు చేసినట్లు, పనులు చురుకుగా జరుగు తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం టూరిజం హబ్ పేరుతో నల్లమల ప్రాంతాన్ని అభివృద్ధి చేయగా ముఖ్య మంత్రి పర్యట శాఖ మంత్రి కృషి చేస్తున్నట్లు వివరి ంచారు. లండన్ దేశం సంబంధించిన పర్యాటకులు తెలంగాణ ప్రాంతంలోని నల్లమల అటవీ ప్రాంతంలో పర్యాటక కేంద్రాలను సందర్శించడం ద్వారా పర్యాటకుల మదిలో చిరస్థాయిగా గుర్తుండిపోతాయని తెలిపారు.

క్రీడలలో రాణిస్తేనే యువతకు మంచి భవిష్యత్తు..! : ఆశాదీప్ రెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్



పాఠశాల స్థాయి నుంచే చదువుతోపాటు క్రీడలలో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అండర్ 17 బాల, బాలికల కోకో పోటీలు బుధవారం ఎంతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను ఆశాదీప్ రెడ్డి ప్రారంభించారు. సొంత గ్రామంలో సొంత ఖర్చుతో కోకో పోటీలు ఏర్పాటు చేయడంతో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన విద్యార్థులు, క్రీడా కారులు ఆశాదీప్ రెడ్డికి ఘన స్వాగతం పలి కారు. ఆయన క్రీడా పతాకాన్ని ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశం తోనే ఉమ్మడి జిల్లా స్థాయి కోకో పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు వచ్చే ఏడాది నుంచి సొంత ఖర్చుతో చదువు చెప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది తాండ్ర గ్రామంలో రాష్ట్రస్థాయి కోకో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. అందుకు అవసరమైన క్రీడా మైదానాన్ని సొంత డబ్బులతో ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు మొదటి బహుమతి సాధించేందుకు పోటీ పడాలని ఆయన సూచించారు.కల్వకుర్తి పట్టణంలో ఉన్న క్రీడా మైదానాన్ని మరిన్ని హంగులతో అభివృద్ధి చేయడానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. వచ్చిన అవకాశాన్ని విద్యార్థులు సద్విని యోగం చేసుకుంటే అన్ని రంగాలలో రాణించడానికి అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. చిన్ననాటి నుంచే చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి. కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్, వివిధ పాఠశాలల పిఈటిలు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం



బిజినేపల్లిలో..

నవతెలంగాణ- బిజినేపల్లి

బిజినేపల్లిలో తహసీల్దార్ శ్రీరాములు ఎంపీఓ నరసింహులు రజిత ఏపిఎం పంచాయతీ కార్యదర్శి మహేష్ ఉపాధ్యాయులు సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించారు. కుటుంబ సభ్యుల వివరాలు అన్నీ కూడా ఇవ్వాలని తధానుగుణంగా ప్రభుత్వం చేపట్టే పథకాలకు అర్హులు లబ్ధి పొందే అవకాశం ఉంటుందని మండల అభివృద్ధి అధికారి జి కథలప్ప తెలిపారు.

వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటా సర్వే పకడ్బందీగా నిర్వహించాలని వ్యవసాయ కమిషన్ మెంబర్‌కేవీ ఎన్ రెడ్డి అన్నారు. బుధవారం సమగ్ర సర్వే సందర్భంగా శ్రీ గెల్వలాంబ మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సమగ్ర సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జయ ప్రసాద్ రావు అనే రైతు పొలంలో కొత్త వంగడాలతో కూడుకున్న అధిక దిగుబడి వచ్చే నిమ్మ మొక్కలను నాటారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ యాదగిరిరావు జనార్ధన్ సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి ప్రకాష్ రావు ముత్యాల్ రెడ్డి కర్నాటి గెల్వయ్య గాపూర్ దశరథం మల్లేష్ తహసిల్దార్ మురళీమోహన్ డిటి వెంకటరమణ ఎంపీడీవో విజయభాస్కర్ ఇన్చార్జి ఎంఈఓ మురళీమోహన్ ఆచారి కార్యదర్శి రమేష్ అధికారులు పాల్గొన్నారు.

తిమ్మాజీపేట : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు అందరూ సహకరించాలని మండల ప్రత్యేక



తిమ్మాజీపేటలో..



వంగూరులో..

అధికారి గోవిందరాజులు గ్రామస్తులకు సూచించారు. మండలంలోని మరికల్ గ్రామంలో బుధవారం ఇంటింటి కుటుంబ సర్వే ను తహసిల్దార్ రామ కృష్ణయ్య ఎంపీడీవో లక్ష్మీదేవి తో కలిసి ప్రారంభించారు. గ్రామాలలో ఇంటింటి సర్వేకు సంబంధించిన స్టిక్కర్లు ప్రతి ఇంటికి అతికించే ప్రక్రియ ప్రారంభమైంది. కార్యక్రమంలో ఎంపీఓ రాములు నాయక్‌పంచాయతీ కార్యదర్శి యాదయ్య ఉన్నారు.

పెద్దకొత్తపల్లి. : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో అధికారులకు గ్రామాలలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు సహకరించడంతో సజావుగా జరిగింది. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, మాయిడమాన్ దీన్నే లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రయ్య యాదవ్, అన్ని గ్రామాలలో అధికారులకు కాంగ్రెస్ నాయకులు సహకరించారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని గంట్రావ్ పల్లి గ్రామానికి చెందిన అజమోని బాలయ్య వ్యక్తి మెరుగైన చేయించుకోలేని స్థితిలో ఉన్న విషయాన్ని మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లోకి నేని లక్ష్మణరావు ఎక్సైజ్ పర్యాటక సాంస్కృ తిక మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి బాధిత అజమోని బాలయ్య కు మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60000 రూపాయల చెక్కునుమంజూరు చేయించారు. బుధవారం గ్రామ మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, మండలం మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శ్రీ లోకినేని లక్ష్మణ్ రావులు బాధితుని కుటుంబానికి అందజేశారు. కుటుంబ సభ్యులు ఆపద సమయంలో మెరుగైన చికిత్స నిమిత్తం ప్రయత్నించిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కు గ్రామ మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్యకు, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్ష్మణరావుకు 60000 రూపాయలను మంజూరు చేయించిన మంత్రి జూపల్లి కృష్ణారావు కు కృతజ్ఞతలు తెలిపారు.

రుణమాఫీ ప్రక్రియ పూర్తిస్థాయి అమలు చేయాలి

నవతెలంగాణ పెంట్లవెల్లి



మండల కేంద్రంలోని సొసైటీలో దాదాపు 500 మందికి రుణమాఫీ కాలేదని ఈ రుణమాఫీ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి రైతులకు మరల తిరిగి రుణాలు ఇవ్వాలని రైతులు ఎమ్మార్వో ఎస్ జయంతికి వినతి పత్రం అంద జేశారు. అనంతరం రైతులు మాట్లా డుతూ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని మానుకొని రైతులను ఆదుకోవాలని పూర్తిస్థాయి రుణమాఫీ ప్రక్రియ రైతులకు ఎంత తోడ్పాటు అందిస్తుందని పంటలు పండించుకోవడానికి అప్పులు పుట్టకా తిప్పలు పడుతున్నామని రైతు కష్టాలు రాష్ట్రానికి మంచిది కాదని తక్షణమే రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరిని మానుకొని రుణమాఫీ ప్రక్రియను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఎన్నికలకు ముందు రుణమాఫీ చేస్తామని చెప్పి చేయడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

నిరుపేదలకు అండగా అనిల్ రెడ్డి..

నవతెలంగాణ - ఊరుకొండ



ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు తన వంతు సహాయ సహకారాలు అందించి జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అండగా నిలుస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం ఊర్కొండ మండలంలోని రాచా లపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి రాములు(60) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఇట్టి విషయం కాంగ్రెస్ మండల నాయకులు శ్రీధర్ రెడ్డి ద్వారా తెలుసుకున్న.. కాంగ్రెస్ నాయకులు, జననేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తలసాని అనిల్ రెడ్డి తక్షణమే స్పందించి తనవంతు సాయంగా 5 వేల ఆర్థిక సాయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, కటికం రాజు గౌడ్, వంగూరి నరేష్, శంకర్ బాబు, వెంకటాపురం కృష్ణ , వంగూరి లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి నీ కలిసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్, జిల్లా అధ్యక్షుడు..

నవతెలంగాణ- వెల్దండ



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రామ కృష్ణలు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక ను సీఎం రేవంత్‌రెడ్డి కి ఆయన నివాసంలో అందజేశారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డిని పుష్పగుచ్చం అంద జేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం సీఎంతో ఆర్య వైశ్య కార్పొరేషన్ ,ఆర్యవైశ్యుల సమస్యలపై చర్చించినట్లు తెలిపారు.

అత్యాశ తోనే సైబర్ మోసాలు : ఎస్ఐ

నవ తెలంగాణ- వెల్దండ

ప్రజల అత్యాశతోనే సైబర్ మోసాలు జరుగుతున్నాయని వెల్దండ ఎస్సై కురుమూర్తి అన్నారు. బుధవారం వెల్దండ మండల కేంద్రంలోని నల్లాల బావి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వెల్దండ ఎస్సై కురుమూర్తి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ.. సమాజంలో డబ్బులు ఎవరికి ఊరికే రావు కష్టపడితేనే డబ్బు వస్తుందని అత్యాశతో సైబర్ నేరగాళ్ల వలలో పడి తమ డబ్బును పోగొట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు అర్థమయ్యే విధంగా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇతరులు ఎవరికి ఓటీపీలు ఇవ్వరాదని ఓటిపిల ద్వారానే మన అకౌంట్ లోని డబ్బులు వారు దొంగలిస్తున్నారని ప్రతి ఒక్కరు అది గ్రహించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుగుణ, ఎస్సై జకిరుల్ల , పోలీస్ సిబ్బంది చంద్రశేఖర్, శ్రీనివాస్, కృష్ణ, ఉపాధ్యాయులు రాజేందర్, మురళీ , విజయ, లావణ్య, రామేశ్వరమ్మ , అనిత తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం

- సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్

నవతెలంగాణ కందనూలు



గ్రామపంచాయతీ కార్మికుల సమ స్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధమౌతామని సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏవో కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి 2018 సంవత్సరంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల పోరాట ఫలితంగా 2019 అక్టోబర్లో గత ప్రభుత్వం జీవో నెంబర్ 51 విడుదల చేసి సిబ్బంది వేతనాలను 8500 పెంచింది వేతనాలు పెంచుతూనే పంచాయతీ కార్మికుల మెడకు ఉరి తాళ్ళను బిగిస్తూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. చాలీచాలని వేతనాలతో కార్మికులు పనులు చేస్తున్నారన్నారు.ప్రభుత్వం వెంటనే చొరవ చూపి పంచాయతీ ఉద్యోగ కార్మికుల సేవలను గుర్తించాలని పంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని జీవో నెంబర్ 51 సవరణ నుంచి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్ కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న , యూనియన్ నాయకులు రాములు సైదులు, రామకృష్ణ, కురుమయ్య , లింగస్వామి, బాలస్వామి, అబీబ్, సుల్తాన్ మల్లేష్, బాలస్వామి, బాలరాజు, చిట్టెమ్మ, మైసమ్మ, పార్వతమ్మ, ప్రమీల, రేణుక వెంకటమ్మ, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు..
పులిమామిడి పాఠశాల విద్యార్థిని ఎంపిక



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని పులిమామిడి గ్రామ పాఠశాలకు చెందిన వై.గాయత్రి ఖోఖో అండర్-14 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీ. అనురాధ, వ్యాయమ ఉపాధ్యాయులు మౌలాలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1 వ తేదీన కోయిలకొండలో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయిలో నారాయణపేట్ జిల్లా జట్టు తరపున ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయికి ఎంపికై ఈ నెల 3,4,5 తేదీలలో నిజామాబాద్ జిల్లా ని కామా రెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగిందని పేర్కొన్నారు . అనంతరం స్థానిక మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్ క్రీడాదుస్తుల ధాత దూది భాస్వరాజ్, రిటైర్డ్ ఎంఈఓ , ఎంపీటీసీలతోపాటు గ్రామపెద్దలు, ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ, పీఈటీ ఉపాధ్యాయులు మౌలాలీ, ఉపాధ్యాయుల బృందం ప్రభావతి, వినయేం ద్రవర్మ కోట్ల శ్రీనివాసులు, ఆనంద్, మహేష్, రమణరావు, రాములు, కుర్మయ్య, వెంకటేష్‌గౌడ్, విజయలక్ష్మి, అబ్దుల్‌ఖాదర్, వెంకటయ్య, మహేష్, శ్వేత, శివలీల, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య..
పోటీలకు గిరిజన గురుకులం విద్యార్థులు



నవతెలంగాణ - ధన్వాడ

ఈ నెల 8 నుంచి 10 వరకు తెలంగాణ వివిధ జిల్లాలో వివిధ క్రీడా అంశాలలో జరిగే 68వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య పోటీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్ జోగులాంబ జోన్ తరపున పాల్గొనేందుకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న వివిధ క్రీడాంశాలలోని క్రీడాకారులు ఎంపికయ్యారు. మహబూబ్‌నగర్‌లో జరిగే అండర్ -19 బాస్కెట్బాల్ లో సీ.శ్రీను , గణేష్ లు, ఆదిలాబాద్ లో జరిగే అండర్ -19 సాఫ్ట్ బాల్ లో ప్రవీణ్, లోకేష్ ,విష్ణులు, రంగారెడ్డిలో జరిగే అండర్ - 19 ఖోఖోలో శ్రీకాంత్, అరుణ్ , లక్ష్మణలు, వరంగల్ లో జరిగే అండర్ -17 యోగాసన లో సురేష్ , విష్ణు, సిద్దిపేట్‌లో జరిగే అండర్ -14 హ్యాండ్ బాల్ లో దినేష్, హైదరాబాద్‌లో జరిగే అండర్ - 19 హ్యాండ్ బాల్‌లో అరుణ్, హైదరాబాద్‌లో జరిగే అండర్ -17 రెజ్లింగ్‌లో వీరేష్ , మధు, రాజేష్, హైదరాబాద్‌లో జరిగే అండర్ -14 బాస్కెట్బాల్ లో అశోక్, రాజేష్, రంగారెడ్డి లో జరిగే అండర్ - 17 రక్బీ, దినేష్, అరుణ్‌లు ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ కోచ్ డా. రామ్మోహన్ గౌడ్ తెలిపారు. విద్యార్థుల ఎంపికపట్ల ప్రిన్సిపాల్ రాజారాం వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌సాంబయ్య నాయక్, పీఈటీ ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ఆంగ్ల మెటీరియల్ అందజేత

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని బిజ్వార్ గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు కూతురు జన్మదినం సందర్భంగా అదే గ్రామానికి చెందిన నారాయణపేట జిల్లా లయన్స్ క్లబ్ చైర్మన్ రవికుమార్‌గౌడ్ ఇరవై రెండు వెల రూపాయలతో 64 మంది విద్యార్థులకు ఆంగ్ల మెటీరియల్‌ను అందజేశారు. .పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు గోపాల్ అభ్యర్థన మేరకు.. పేద గ్రామీణ విద్యార్థుల అభివృద్ధి కోసం సేవాభావంతో రవికుమార్‌గౌడ్ మెటీరియల్ అందించడం పట్ల ఆయనకు పలువురు హర్షం వ్యక్తం చేశారు . కుమార్తె జన్మదినం సందర్భంగా విద్యార్థులుచిత్రపటంతో కూడిన మెమెంటోను జ్ఞాపికగా అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నారా యణపేట గవర్నర్ హరినారాయణభట్టడ్,సదానంద్ పాఠశాల ప్రధానో పాధ్యా యులు కిషోర్ కుమార్ , రమేష్ , గోపాల్ , నాగరాజు , గజలప్ప , హర్షద్ , సరిత , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ - నారాయణపేట



ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు, ప్రజలకు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం తదితర పలు సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని, లాటరీ తగిలిందని, తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్ లు వచ్చినాయి, తక్కువ రేట్ కు వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదని, మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీ లు అడిగితే చెప్పరాదని, తదితర మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్‌చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, పీసీ సంతోష్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

- అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెన్నప్ప

నవ తెలంగాణ - ఊట్కూర్

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే పూర్తి స్థాయిలో అమలు చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెన్నప్ప , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కనకరాయుడు అన్నారు. మండల కేంద్రంలోనీ ఉర్దూ భవన్‌లో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ లు అయినా వ్యవసాయ కూలీలకు జీవన భృతి రూ.12000 ఇవ్వాలని, గీత, చేనేత, బీడీ కార్మికులకు రూ.2000 పింఛన్ ప్రకారం.. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.24000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కనుక రాయుడు , మండల కార్యదర్శి మల్లేష్ మండలం ఉపాధ్యక్షులు లింగప్ప, కోశాధికారి చంద్రశేఖర్ , సభ్యులు అంజి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



జలాల్ పూర్ చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన సీఐ

నవ తెలంగాణ - నారాయణపేట



రాబోయే ఖరీఫ్ కొనుగోలులో వరి ధాన్యాన్ని కర్ణాటక రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి, నారాయణపేట జిల్లాకి రాకుండా నివారించేందుకు నారాయణపేట మండలంలోని జలాల్‌పూర్ చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు సీఐ శివశంకర్ తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుంచి జిల్లా కేంద్రానికి వరి ధాన్యం రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చెక్ పోస్ట్ దగ్గర పోలీస్ లు అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనాలకు సంబంధించిన నెంబర్లను రికార్డులో నమోదు చేయాలని సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. 24బి7 డ్యూటీలో ఉండే పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ బాలయ్య, కానిస్టేబుల్ సంతోష్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను..
పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్

నవతెలంగాణ - ధన్వాడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తప్పులకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో చేపట్టిన సర్వే తీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే నిర్వహిస్తున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న ప్రక్రియను పర్యవేక్షించారు. రెండు ఇళ్లు, ధన్వాడ మండల కేంద్రంలో మరో రెండు ఇళ్లల్లో కొనసాగుతున్న సర్వేను క్షుణ్ణంగా పరిశీలించి, ఏమైనా అను మానాలు వ్యక్తం అవుతున్నాయా అని ఎన్యుమ రేటర్లను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఇళ్లకు స్టిక్కర్లు వేయ డం పూర్తవుతుందని అడిగారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటలలోపు ప్రజలు ఇళ్ల వద్దే ఉంటా రని, ఆ సమ యంలో సర్వే సజావుగా కొనసాగే అవకాశం ఉందని అధి కారులు కలెక్టర్‌కు విన్నవించారు. సమయ అనుకూలతను బట్టి అందుబాటులో ఉన్న ఎన్యుమరేటర్లు సర్వే చేపట్టాలని సూచించారు. ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇండ్లను సందర్శించి, స్టిక్కర్లు వేసి ఇండ్ల జాబితా రూపొందించడం జరుగుతుందని, అనంతరం ఈ నెల 9 నుంచి సర్వేకు ప్రభుత్వం రూపొందించిన 75 కాలాంశాలలో వివరాల సేక రణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర ఇంటి ంటి కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి బ్లాక్‌లో సర్వే మొదలు పెట్టా లని, సర్వేపై గ్రామాల్లో టామ్‌టామ్ వేయిం చాలన్నారు. ఎన్యూమరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికీ స్టిక్కర్లు వేయాలని సూచించారు. సర్వేలో భాగంగా ఇళ్లకు వేస్తున్న నంబర్లను సరిగా వేయాలన్నారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, ధరణి పట్టాదార్ పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకొని ఎన్యూమరేటర్లకు అందు బాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. సర్వే ఫారంలో పూర్తి వివరాలను నింపి, ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. డేటాను నమోదు చేయడానికి అవసరమైన కంప్యూటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధ ంగా ఉంచుకోవాలని, సర్వే ఫారాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీ ఓ మొగులప్ప, ధన్వాడ ఎంపీడీవో సాయి ప్రకాష్, తహసీల్దార్ సింధుజ, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - క్రిష్ణా

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు వచ్చే ఎన్యు మరేటర్లకు ప్రజలు సహకరించాలని మండల ఎంపీడీవో జానయ్య కోరారు. బుధవారం మండలంలోని ముడుమల్ గ్రామంలో ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ తదితర సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం నుంచి 18 తేదీ వరకు జరుగు తుందని, 6 నుంచి 8 వరకు కుటుంబలను గుర్తించి ఇంటికి స్టిక్కర్లను అతికిస్తారని 9 నుంచి పూర్తి కుటుంబిక సమా చారాన్ని సేకరిస్తారని తెలిపారు. అందుకు సంబంధించి మండలానికి 56 మంది ఎన్యుమరేటర్లు ఉన్నారని , ఆరుగురు సూపర్వైజర్స్ నియమించినట్లు తెలిపారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమ ే ంటర్లకు ప్రజలు సరైన సమాచారాన్ని అందించి సహకరిం చాల్సిందిగా కోరారు. తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్‌లో ఈ సమాచారం వివిధ సంక్షేమ పథకాలకు ఉపయో గపడేం దుకు అవకాశం ఉంటుందని తెలిపారు .



ధన్వాడలో..

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని గ్రామాలలో సామాజిక ఆర్థిక కులగణన సర్వే బుధవారం ప్రారంభమైంది. గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి సర్వేలో ఉన్న అంశాలను అడిగి తెలుసు కొని వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని బిజ్వార్ గ్రామంలో జరిగే సర్వేను కులగణన సర్వే నోడల్ అధికారి ధనుంజయ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కులగణన సర్వేను చేపడుతున్న వారిని పరిశీలించి మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.



క్రిష్ణాలో..



ఊట్కూర్‌లో..

డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని..
తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

నవతెలంగాణ - మక్తల్



మక్తల్ నియోజకవర్గ పరిధిలో దాదాపుగా 70మందికి పైగా ఉన్న డయాలసిస్ పేషెంట్లు డయాలసిస్ చేసుకోవడానికి అనేక ఇబ్బందులకు ఓర్చుకొని నారాయణపేట, మహబూబ్‌నగర్ వంటి పట్టణాలకు వెళ్లడం జరుగుతుందని, వెంటనే మక్తల్‌లో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయా లని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గ్రామాల నుంచి నేరుగా నారాయ ణపేట, మహబూబ్‌నగర్ వంటి పట్టణాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో మండల కేంద్రాలకు వచ్చి అక్కడి నుంచి డయాలసిస్ సెంటర్లకు వెళ్లి డయాలసిస్ చేసుకుని తిరిగి రావాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందన్నారు. పైగా ఎక్కువ దూరం రోగులు ప్రయాణం చేయలేని పరిస్థితి ఉందన్నారు.వారానికి కనీసంగా మూడుసార్లు డయాసిస్ చేసుకోవాల్సి ఉండటంతో కనీసం చార్జీలకు కూడా డబ్బులు లేక డయాలసిస్ చేసుకోలేక ఇళ్ల దగ్గరే ఉండిపోతు న్నారన్నారు.నారాయణపేట, మహబూబ్‌నగర్ వంటి పట్టణాలకు వెళ్లి డయాలసిస్ చేసుకోవడానికి కుటుంబం మొత్తం వారం పొడవునా అనేక ఇబ్బం దులను ఎదుర్కొంటూ అప్పులు చేసి డయాలసిస్ చేసుకోవడం కోసం వెళ్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తీసుకున్న అప్పులను తిరిగి కట్టలేక మళ్లీ డయాలసిస్ చేసుకోవడానికి వెళ్లలేక కుటుంబానికి భారమై అర్ధాంతరంగా తమ ప్రాణాలను పోగొట్టుకుంటుండటంతో వారి పిల్లలు రోడ్డున పడి అనాదాలుగా మిగిలిపోతున్నారన్నారు. దాదాపు 30 మందికి తగ్గకుండా డయాలసిస్ పేషెంట్ల ఉన్న నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వంలోని వైద్య ఆరోగ్యశాఖ నుంచి ఆదేశాలు వచ్చిన క్రమంలో అందుకు తగ్గ అన్ని అర్హతలు ఉన్నప్పటికీ గతపాలకుల నిర్లక్ష్యంతో మక్తల్ నియో జకవర్గంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 20 మందికి కంటే తక్కువ డయాలసిస్ పేషంట్లు ఉన్న కొన్ని ప్రాంతాలలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు అవుతుండటం గమనార్హం. డయాలసిస్ ఏర్పాటు విషయమై గత మార్చి నెలలోనే అంబేద్కర్ యు వజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేకి వినతి పత్రాలు అందజేసి నప్పటికీ మక్తల్‌లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. పేదల ప్రాణాలు పోతున్న పట్టించుకోని పాలకులు, ప్రభుత్వ యంత్రాంగం వారి మరణానికి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. మక్తల్‌లో వెంటనే15 రోజులలో డయా లసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రిలే ఫాస్ట్ నిరాహార దీక్షలకు పిలుపు నిచ్చి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తా మని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్విరాజ్, ఉపాధ్యక్షులు వెంక టేష్, పోలప్ప, రామకృష్ణ, జగ్గలి రవికుమార్, మద్ది లేటి, రామకృష్ణ,కుమ్మరి కిష్టప్ప, ఎండీ ఖలీం, లోకే తేజ వర్ధన్, ఆడం రాకేష్, జగ్గలి రమేష్, జుట్ల రామ చందర్, కర్రెం సురేష్, శ్రీహరి బ్యాగరి, ముడుమాల్ మహాదేవప్ప, మాలె కట్టే శ్రీనివాస్, కుర్మయ్య తదతరులు పాల్గొన్నారు.

కొల్లంపల్లి దర్గాలో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండల పరిధిలోని కొల్లంపల్లి గ్రామ శివారులో హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ ఖతాల్ హుస్సేనీ అష్రఫీ జలాలీ 550వ వార్షిక ఉర్సు వేడుకలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యా హ్నం 2 గంటల వరకు సర్వమత సమ్మేళనం, పీఠాధి పతులు, సయ్యద్ షా కలీముల్లా హుస్సేనీ సజ్జదా నాషిన్ బర్గా జలాలియా గోగి షరీఫ్ అధ్యక్షతన ఉర్స్ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సజ్జదా దర్గా ఖతాలియా కొలంపల్లి వారసుడు మౌలానా డాక్టర్ సయ్యద్ అహ్మద్ హుస్సేనీ అష్రఫీ జలాలీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సర్వమత ధర్మ సమ్మే ళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, తారిఖ్ అన్సారీ చైర్మన్ తెలంగాణ మైనార్టీ కమీషన్, ఒబైదుల్లా కొత్వాల్ చైర్మన్ తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, నవీన్ కుమార్ ఎమ్మెల్సీ గుర్మిట్ కాల్ ఎమ్మెల్యే శరణ్ గౌడ, _ కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, జమియత్ ఉలేమా ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హఫీజ్ పీర్ ఖలీక్ అహ్మద్ సాబీర్ తో పాటు వివిధ మతాల పీఠాధి పతులు, రాజకీయనాయకులు సామాజిక మత పెద్దలు, సాధు సంతులు మషాయిఖీన్ పండితులు పాల్గొంటున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజవంతం చేయాలని కోరారు.



నేడు చలో పాలమూర్..

నవతెలంగాణ - గట్టు

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అనంతరం చోటు చేసుకున్న పరిణామాలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల ఏ బీ సీ డీలను అమలు చేసి ప్రస్తుత విద్యా ఉద్యోగాల్లో వర్తింపజేసేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడీ తీసుకువచ్చేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాదిగల ధర్మ యుద్ధ మహాసభ సదస్సు గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని విజన్ ఫంక్షన్ హాల్ రైల్వే స్టేషన్ పక్కన నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ గట్టు మండలం అధ్యక్షుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ,గట్టు మండలం నుంచి మాదిగలు, ఉపకులాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

కులగణనపై .. కాంగ్రెస్ నాయకుల హర్షం

నవ తెలంగాణ - క్రిష్ణా

తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపడుతున్నందుకు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని ఆలంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం.. సమగ్ర బీసీ కుల గణన చేపడుతామని, చెప్పిన మాట ప్రకారం నెరవేరుస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని కులాల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్నికులాలకు సమానమైనన్యాయం జరుగుతుందని తెలిపారు.

జెడ్పీహెచ్‌ఎస్‌లో..
పిరమిడ్ మెడిటేషన్‌పై అవగాహన



నవతెలంగాణ - మల్దకల్

మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పిరమిడ్ సంస్థ ద్వారా పిరమిడ్ విద్యపై మోటివేషన్ , ధ్యానం పై అవగాహన కల్పించడానికి పిరమిడ్ సంస్థ ఆధ్వర్యంలో చంద్రశేఖర్, వెంకటలక్ష్మి , నీరజ , నరసింహచారి ఆధ్వ ర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్ఎం సురేష్ మాట్లా డుతూ పాఠశాల విద్యార్థులకు పిరమిడ్ ధ్యానంపై అవగాహన ఉండా లని ఉద్దేశంతో పిల్లలకు విద్యతో పటు పిరమిడ్ ధ్యానం కూడా ప్రతి విద్యార్థికి అవసరమని అన్నారు.దీంతో ఏకాగ్రత పెరిగి చదివిన చదువును మర్చి పోకుం డా ఉండటానికి చాలా దోహదపడుతుందని అన్నారు. ఈ పిరమిడ్ ధ్యానం మెడిటేషన్‌అవగాహన చేయడానికి వచ్చిన టీచర్లను శాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

విగ్రహా, ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో ..
గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ - ధరూర్

కే.టీ.దొడ్డి మండలంలోని ఉమిత్యాల గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహా, పరమశివుడు, ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహులు జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయ కులు బలరాంనాయుడు, ప్రేమ్ రాజ్, గజేంద్ర, సుదర్శన్, వీరన్న, నరసిం హులు, రామాంజనేయులు, రేణప్ప, ఆంజనేయులు, ఉరుకుందు పాల్గొన్నారు.

కులగణన సర్వేను .. పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ - అయిజ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేలో భాగంగా ఉప్పల్, ఉత్తనూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వేను అదనపు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఉప్పల్ గ్రామంలో చేబట్టబోయే నర్సరీ సందర్శించారు. హౌస్ హోల్డ్ సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా సర్వే నిర్వహించాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. ఒకే ఇంట్లో ఇద్దరు లేక ము గ్గురు అన్నదమ్ములు నివసిస్తుంటే వారికి వేరువేరుగా వంట చేసుకుంటే వారిని విడి విడిగా నమోదు చేయాలని,లేకుంటే ఒకే ఇంటిగా పరిగణించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

కిరాయి దారులకు శాపంగా మారిన.. కులగణన సర్వే

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే ఇతర ఇండ్లలో కిరాయికి ఉన్న వారికి శాపంగా మారింది. జిల్లా వ్యాప్తంగా బుధవారం కులగణన ప్రారంభంగాక మున్సిపాలిటీలు మేజర్ గ్రామ పంచాయతీలో సమస్య జట్టిలమవుతోంది. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో అధికారుల కులగణన సర్వే నిర్వహిస్తున్నారు. అయితే ఒక తండ్రికి నలుగురు కొడుకులు, నాలుగు కుటుంబాలు బాగ పరిష్కారాల్లో ఆ ఇల్లు ఒకరికే దక్కుతుందని, మిగతావారు కిరాయి ఇండలో నివసిస్తున్నారు. ఈ కుటుంబాలకు మాత్రం ఒకే ఇంటి పైనే ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, పాన్ కార్డు, ఉన్నాయి. అధికారులు మాత్రం ఏ ఇంట్లో ఉంటే ఆ ఇంటిలోనే కులగణన సర్వేలో రాయించండి అంటున్నారు. కానీ ఇంటి యజమానులు మా పేరు ఎందుకు రాయించుకుంటున్నారు.. మాకు కొడుకులు ఉన్నారు వారి పైన రాయిస్తాము అని వాదిస్తున్నారు. పుట్టి పెరిగిన ఇంటి నెంబర్‌పై రాయించాలని అధికారులకు చెబితే ఈ ఇంటిలో రెండు పొయ్యి ఉండాలి, మూడు పొయ్యి ఉండాలి అయితేనే మీ డీటెయిల్స్ తీసుకుంటాము.. మాకు అధికారులు ఇలాగే చెప్పారు అంటూ వాదిస్తున్నారు. మరి సొంత ఇంటిపైన డీటెయిల్స్, రాసుకోవడం లేదు కిరాయి ఇంటి పైన రాసుకోవడం లేదు. ఈ సమస్య జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా ఉంది. అధికారులు ఆలోచించాలి మా పరిస్థితి ఏంటి సొంత ఊరిలోనే తమ డీటెయిల్స్ ఎవరు చెప్పాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నామంటూ ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, ప్రభుత్వం ఆలోచించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గట్టు మండలంలోని వివిధ గ్రామాలలో చేపట్టిన సర్వేలో భాగంగా మండల స్పెషల్‌అధికారి ఆలూరు గ్రామం సందర్శించారు. సర్వేను ఏ విధంగా చేస్తున్నారు.. మరి ఏవైన సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందయ్య , ఎంపీడీవో చెన్నయ్య , అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

11నుంచి వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ - గట్టు

మండలకేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో ఉపన్యాసాలు పోటీలు నిర్వహిస్తున్నట్లు నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫారం అధ్యక్షులు పాలవాయి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాల్వాయి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నడిగడ్డ తెలంగాణ సోషల్‌ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల11,1213 తేదీలలో నిర్వహించే ఉపన్యాస పోటీలను విజయవంతం చేయాలని , జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ నెల 11,12,13 తేదీలలో మండల స్థాయిలో, 13న జిల్లా స్థాయిలో ఉపన్యాస పోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎంఈఓ నల్లారెడ్డి, ఎన్ టీ ఎస్ ఎఫ్ మీడి యా ఇన్‌చార్జీ రాజు, సాగర్, గట్టు జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, వెంకటేష్, రమేష్, నరసింహుల గౌడు, నర్సిములు, రాముడు, మధుసూదన్, రమేష్, వీరష్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

పలు గృహప్రవేశ వేడుకల్లో.. ఎమ్మెల్యే సతీమణి



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని ఉమిత్యాల గ్రామం నడిపి గోకరన్న , ఇర్కిచేడు గ్రామంలో ఆంజనేయులు గృహప్రవేశాలకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురుమన్న, రాయపురంసిద్దు,మహిళానాయకులు మధుమతి,రాధ తదితరులు పాల్గొన్నారు.

బింగిదొడ్డి చెరువులో .. చేపపిల్లలు వదిలిన మార్కెట్ కమిటీ చైర్మన్



నవతెలంగాణ - అయిజ రూరల్

అయిజ మండలం బింగిదొడ్డి చెరువులో అలంపూర్ మార్కెట్‌యార్డ్ చైర్మన్ దొడ్డెప్ప బుధవారం చేపపిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి మాస్టర్ శిక్షావల్లి ఆచారి, అలంపూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పర్చర్ల కుమార్, కౌన్సిలర్ దేవరాజు, మధు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీకి ధన్యవాదాలు

నవతెలంగాణ - గట్టు

ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం కులగణన ప్రారంభమైన సందర్భంగా రాహుల్ గాంధీకి కొమ్ముల ప్రవీణ్ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కులాల లెక్క లేకపోవడం ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ ప్రజలు ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ పరంగా ఎదగలేకపోయారని రాహుల్ గాంధీ గమనించి ఈ కులగణన ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణలో కులగణన ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణలో జరగబోతున్న ఈ కులగణనకు ప్రతిపక్ష పార్టీలు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ముందస్తు బెయిల్ నిరాకరించిన .. హైకోర్ట్ బెంచి న్యాయమూర్తికి కృతజ్ఞతలు

- ఆర్ఎస్‌పీ జిల్లా నాయకులు బండారి సునంద్, రఫీ



నవతెలంగాణ - మల్దకల్ / గట్టు

మండలంలోని బిజ్జారం గ్రామంలో మైనర్ బాలిక రాజేశ్వరి మృతికి కారకుడైన ప్రధాన ముద్దయిగా ఉన్న బండ్ల రాజశేఖర్ రెడ్డి ముందస్తు బెయిల్‌కు నిరాకరించినా హైకోర్ట్ బెంచి న్యాయమూర్తి రాధరాణికి ఆర్ఎస్‌పీ జిల్లా నాయకులు బండారి సునంద్, రఫీ ప్రత్యేక ధన్యవాదాలు తెలినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చివరికి న్యాయమే గెలిచిందని, పేదోళ్ళకి అండగా హైకోర్టు బెంచి న్యాయమూర్తులు పేదోళ్లపక్షమే ఉండి , ఈ రోజు ముందస్తు బెయిల్ డిస్మిస్ చేసినందుకు న్యాయం గెలిచిందని అన్నారు. దేశంలో ఉన్న మహిళలకు రక్షణగా న్యాయస్థానం అండగా ఉందని మరోసారి రుజువైందని అన్నారు. రాజేశ్వరి మృతికి కారణమైన బండ్ల రాజశేఖర్ రెడ్డి నీ వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

సమగ్ర కుటుంబ సర్వేలో తప్పులు దొర్లొద్దు : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ

ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి అధికారులు తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సూచించారు. గద్వాల పట్టణంలోని నల్లకుంట, వీవర్స్ కాలనీ, వడ్ల వీధి, అలాగే ధరూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి సర్వే కోసం ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా మొత్తం 1126 ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఒక వంట గది ఆధారంగా ఒక కుటుంబంగా భావించి సర్వే నిర్వహించాలని, అంతేగాక పెళ్లిళ్ల అయినప్పటికీ అందరూ ఒకే గృహంలో ఉన్నట్లయితే ఒకే కుటుంబంగా లెక్కించాలని ఎన్యూమరేటర్‌లకు కలెక్టర్ సూచించారు. ఖాళీగా ఉన్న గృహాలకు కూడా వెకెంట్ అనే స్టిక్కర్ తప్పనిసరిగా వేయాలన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ నెల 9వ తేదీ నుంచి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు. గ్రామ కార్యదర్శులు అంగన్వాడీలతో పాటు ఉదయం తమ విధులు నిర్వహించుకున్న అనంతరం ఎస్జీటీలు కూడా మధ్యాహ్నం నుంచి సర్వేలో పాల్గొంటున్నారని అన్నారు. సర్వే బృందానికి నిర్దీత సమాచారాన్ని అందజేస్తూ, జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, మండల స్పెషల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.



నిరుపయోగంగా డంపింగ్‌యార్డ్

- ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేసి కాలుస్తున వైనం
- పట్టించుకోని గ్రామాధికారులు
- ఇబ్బందుల్లో స్థానికులు, విద్యార్థులు
- ఉన్నతాధికారులు స్పందించాలని గ్రామస్తుల వేడుకోలు



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని దాసరపల్లి గ్రామంలో డంపింగ్ యార్డ్ నిరుపయోగంగా మారింది. అయితే అక్కడి గ్రామ కార్మికులు చెత్తాచెదారం తీసుకొని పోయి డ్రంపింగ్ యార్డ్‌లో కాల్చేది ఉండగా? ఊరి పక్కల ఎక్కడ బడితే అక్కడ చెత్త చెదారం వేసి కాలుస్తున్నారు. ఈ చెత్త చెదారం కాల్చడం వలన ఊరికి పక్కన, ఉన్న స్కూలు గ్రామానికి పొగ కప్పుకొని పొల్యూషన్ ఏర్పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ సెక్రటరీకి, గ్రామ కార్మికులకు ఎన్నోసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ స్థలంలో చెత్తా చెదారం వేసి కాలుస్తున్నారని, మాజీ సర్పంచ్ స్థలంలో చెత్త వేసి కాల్చిన అవసరం ఏముందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఊరికి డంపింగ్ యార్డ్ పెట్టుకొని ఆయన స్థలంలో వేసి చెత్తను కాల్చే అవసరం ఏముంది అని, డ్రంపింగ్ యార్డ్‌లో వేసి కాల్చవచ్చు కదా అని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై సంబ oదిత ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకొని తమ ఇబ్బందులను తొలగించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.



బండ్ల రాజశేఖర్‌రెడ్డిని అరెస్టు చేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. కురువ విజయ్‌కుమార్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మైనర్ బాలిక వడ్డె రాజేశ్వరి మృతికి కారణమైన బండ్ల రాజశేఖర్‌రెడ్డిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజయకుమార్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గద్వాల ప్రజలను, పోలీసులను తప్పుదారి పట్టించడమే కాకుండా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని కూడా తప్పుదారి పట్టించేవిదంగా రాజేశ్వరికి చైల్డ్ మ్యారేజ్ చేయడానికి ప్రయత్నిం చడం వల్లనే అమ్మాయి ఆత్మహత్య చేసుకుందని, రాష్ట్ర హైకోర్టు కు కూడా తప్పుడు అఫిడవిట్ సమర్పించడాన్ని గద్వాల ప్రజలు తీవ్రంగా ఖండిం చాలన్నారు. తక్షణమే బండ్ల రాజశేఖర్ రెడ్డిని అరెస్టు చేయకపోతే పోలీసు వ్యవస్థపై నమ్మకం పోతుందని పేర్కొన్నారు.

నాయబ్ తహసీల్దార్‌గా శివశంకర్



నవతెలంగాణ - గట్టు

మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి నూతన నాయబ్ తహసీల్దార్‌గా శివశంకర్‌బుధవారం భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సరితరాణి ఆధ్వర్యంలో ఆయన్ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం



నవతెలంగాణ - మల్దకల్

మండలం కేంద్రంలో మద్దెలబండ గ్రామాలలో మండల పశు వైద్యాధికారులు డాక్టర్లు యా మిని సాయి , వినయ్‌కుమార్ ఆధ్వ ర్యంలో బుధవారం పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2 గేదెలకు లింగనిర్ధారిత కృత్రిమ గర్భధారణ చేశారు. 4గేదెలు 6ఆవులలో చూలు పరీక్ష , ఎదకు రాని పశువులకు పరీక్షించి చికిత్స చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధుల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. చూడి పశువుల పోషణ, పశుగ్రాసాల సాగుపై అవగాహన కల్పించారు. లింగనిర్ధరిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయిస్తే 90శాతం కంటే ఎక్కువ మేలు జాతి ఆడా దూడలు పుట్టి రైతులకు పశుపోషణ మరింత లాభాసాటిగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 278 తెల్లపశువులు , 218 గేదెలకు ఉచిత గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలోరాజేంద్ర వీఏ, ప్రగతి వీఏ, అర్జున్ సింగ్ వీఏ, రామాంజనేయులు ఓఎస్, రాము ఓఎస్, రమేశ్వరయ్య ఓఎస్ , మధు ఓఎస్‌లు పాల్గొన్నారు.

ముమ్మరంగా అఖిల భారత .. మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని పెద్దపల్లి గ్రామంలో మొబైల్ యాప్ ద్వారా అఖిల భారత మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు చేసుకున్న మహిళలు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు.. జెడ్పీ మాజీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు.. మహిళా కాంగ్రెస్ పార్టీ మొబైల్ యాప్ ద్వారా సభ్యత్వ నమోదును మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడుగడుగునా మహిళలకు అడ్డంకులు సృష్టిస్తున్న సమాజంలో మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా తమ హక్కులను సాధించుకోవాలనే లక్ష్యంతో అఖిల భారత మహిళా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తుందని, అత్యధికసభ్యత్వ నమోదులో మహిళలు, యువతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అశోక్, కిష్టన్న, నర్సిములు,నల్లన్న, గోకరీ, సవారీ, ప్రశాంత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలో పాతపాలెం, నందిన్నె, కుచినెర్ల, యర్సన్‌దొడ్డి, సుల్తాన్ పురం, గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ పిలుపు మేరకు.. జెడ్పీ మాజీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు.. మహిళా కాంగ్రెస్ పార్టీ మొబైల్ యాప్ ద్వారా సభ్యత్వ నమోదును కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆనంద్‌గౌడ్ అధ్వర్యంలో ప్రారంభించారు. అలాగే ధరూర్ మండల కేంద్రంలో అఖిలభారత మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మొబైల్ యాప్ ద్వారా మహిళలు సభ్యత్వం చేసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తిమ్మారెడ్డి,రాఘవేంద్ర, వెంకటేష్, యర్సన్ దొడ్డి గోవింద్, రామన్ గౌడ్, గోపాల్ గౌడ్, సత్యన్న, విజేంద్ర, శరణ బసవ, శ్రీనివాస్ గౌడ్, వినోద్, గోవింద్, దుబ్బన్న, జంబయ్య, కాంగ్రెస్ మండల నాయకులు కుర్వ శ్రీనివాసులు, చింతరేవుల సురేష్, జాంపల్లి వెంకట్రాములు, మద్దిలేటి, సవారన్న, మాల బప్పనయ్య తదితరులు పాల్గొన్నారు.





పంటపొలాల్లో .. గొర్రెల కాపరుల అరాచకం

- 30 మామిడి చెట్లను మేపిన గొర్రెల కాపరులు
- మామిడి, రెండెకరాల మినుముపంట నాశనం
- పంటను నాశనం చేసిన గొర్రెలకాపర్లపై చర్యలు తీసుకోవాలి రైతుల ఆవేదన

నవతెలంగాణ - ధరూర్

మండలంలోని నీలహళ్లి గ్రామ శివారులో గొర్రెల కాపర్లు రెచ్చిపోయి పంట పొలాలను నాశనం చేసిన ఘటన ఆలస్యంగా నీలహళ్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామా నికి చెందిన రాము వ్యవసాయ పొలంలో 30 మామిడి చెట్లు, మినుము పంట సాగుచేసిన భూమిలో అదే గ్రామానికి చెందిన గొర్ల యజమానులు ఆటో రంగమ్మ కురువ అంజనేయులు ఏకంగా పంట పొలాల్లో రాత్రి వేళలో పంట పొలాల పైకి గొర్లను విచ్చల విడిగా విడవడంతో పంటలను నాశనం చేసినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల కాపరుల యజమానులకు ఎంత చెప్పినా వినకపోవడంతో మూర్ఖత్వంగా ప్రవర్తిస్తున్నారని, వెంటనే వీరిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

నవతెలంగాణ - జోగులాబ గద్వాల

ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు పోరాటాలు కొనసాగిస్తామని బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం అయిజ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో బీఆర్ఎస్‌వీ నూతన కమిటీలు ఏర్పాటు చేశారు. సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్‌మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలన్నారు. మీరు చెప్పిన ఆరు గ్యారెంటీలలో యువ వికాసం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల విద్య భరోసా కార్డు ఏమైందని ప్రశ్నించారు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఎప్పుడు నిర్మిస్తారని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని నమ్మించి డీఎస్సీ అభ్యర్థులను నిండా ముంచినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల్లో మౌలిక వసతులను గాలికి వదిలేశారన్నారు. ఎస్సీ , ఎస్టీ విద్యార్థులు పది పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్‌పాస్ అయితే రూ.15 వేలు, డిగ్రీ పాస్ అయితే రూ.25 వేలు, పీజీ పాస్ అయితే రూ.50 వేలు, పీహెచ్డీ పాస్ అయితే రూ.5 లక్షలు చెల్లిస్తామన్న హామీ ఏమైందని అన్నారు. మండల కేంద్రంలో బాయ్స్ గర్ల్స్ కాలేజ్ హాస్టల్స్ నిర్మించాలని, డిగ్రీ కళాశాల, బీ.ఎడ్ కళాశాల, ఐటీఐ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, టీటీసీ కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి రవాణా సౌకర్యం కల్పించాలని, అయిజ మండల కేంద్రంలో బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రెసిడెంట్ తిరుమలేష్, హరిహర జూనియర్ కళాశాల ప్రెసిడెంట్ మహేష్, ఆరోరా జూనియర్ కాలేజీ ప్రెసిడెంట్ ఉపేంద్ర గౌడ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షులు మత్తాలి, టౌన్ అధ్యక్షులు మాల వీరేష్, రాజు, ప్రకాష్, రవి తదితరులు పాల్గొన్నారు.